## త్వరలో అతిషి అరెస్టుచేసే అవకాశం

కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని

మిగతా1 2లో..


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

హైదరాబాద్,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 26 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 228 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# నదీ అనుసంధానం

### కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేన్-బేట్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని.. ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి.

# మాది పేదల ప్రభుత్వం

- పేదలకు అనుకూలంగా నిర్ణయాలు
- మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు
- మెదక్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పోలీసుల పటిష్ట బందోబస్తు



మెదక్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ది చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో

మిగతా 2లో..



## ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి

వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ

మిగతా 12లో..

## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి

సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో హరీశ్‌రావు

సిద్దిపేట, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు.

మిగతా 2లో..

## హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్

కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానం తీసుకొస్తున్నం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, జాతీయ స్థాయిలో పెట్టుకున్న లక్షాన్ని అందుకోడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2030 నాటికి స్వచ్ఛమైన, స్థిరమైన 20 వేల మెగావాట్ల

మిగతా 2లో..

## ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

బతికినన్న రోజులు అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి, బండి




హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు. 954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి

మిగతా 12లో..

# 2కోట్ల సాయం..

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన..
- బాధిత కుటుంబానికి 2కోట్ల సాయం
- ఆస్పత్రిలో బాలుడు శ్రీతేజ్‌కు పరామర్శ
- చెక్కును దిల్‌రాజ్‌కు అందించిన అరవింద్
- సిఎంతో నేడు టాలీవుడ్ ప్రముఖుల భేటీ
- కమాండ్ కంట్రోల్ వేదికగా సమావేశం

చిరంజీవి, తదితరులు హాజరుకానున్నట్లు సమాచారం




హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. నటుడు అల్లు అర్జున్ తరఫున రూ.కోటి.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత చెక్కులను

మిగతా 12లో..

## అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హతలేదు

అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది

కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్,డిసెంబర్25 (ప్రజాజ్యోతి): అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డిఒక్కసారి కూడా

మిగతా 2లో..

## ప్రేమ వేధింపులకు యువతి బలి

యాసిడ్ తాగి బలవన్మరణం

జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): హైదరాబాద్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. ప్రేమ వేధింపులు తట్టుకోలేక యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన డిగ్రీ విద్యార్థిని చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. న్యూ భవానీ నగర్‌కు చెందిన డిగ్రీ విద్యార్థిని పూర్ణిమ.. మంగళవారం సాయంత్రం కళాశాల

మిగతా 2లో..

## తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్

వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు.

మిగతా 2లో..



## మిత్రపక్షాల మధ్యమరింత సమన్వయం

నడ్డా నివాసంలో ఎన్డీఏ పక్షాల భేటీ

అమిత్ షా, చంద్రబాబు తదితరుల హాజరు

న్యూఢిల్లీ,డిసెంబర్25(ప్రజాజ్యోతి): పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత,

మిగతా 12లో..

# సంపాదకీయం

## అందమైన అబద్దాలతో ఎంతకామిా పాలన !

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోందని బిజెపి శ్రేణులు పదేపదే ప్రచారం చేస్తున్నారు. గత పదేళ్లలో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంలో బిజెపి నేతలు విఫలంఅ వుతూనే ఉన్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారికి పట్టింపు లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్నారు. నిజానికి వికసిత భారత్ లక్ష్యం అయివుంటే ద్రవ్యోల్బణం ఎందుకు దాడి చేస్తోంది. ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. నిరుద్యోగం ఎందుకు తాండవిస్తోంది. వీటన్నిటికి పరిష్కారం చూపడంలో మోడీ విఫలం అయ్యారనే చెప్పాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపలేక పోతున్నాం. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపోదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పాలన జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న మోడీ.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్దే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతక గలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నా మని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజల ను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటికల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 60 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. అందమైన ఏసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి.

## హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందన్నారు. 2023-24లో 15,623 మెగావాట్లు, 2027-28లో 20,968 మెగావాట్లు, 2034-35లో 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2024పై వచ్చే నెల 3న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో వాటాదారుల సమావేశం నిర్వహిస్తున్నామని భట్టి తెలిపారు.

## హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు.

# మాది పేదల ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో మెదక్ చర్చిని సందర్శించారు. అంతకుముందు ఏడుపాయల ఆలయాన్ని సందర్శించి, మొక్కులు చెల్లించుకున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే మెదక్‌కు వచ్చే దారులన్నీ పోలీసులు మూసివేసి అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో 40 నిమిషాల పాటు ప్రయాణికులు, వాహనదారులు నరకయాతన అనుభవించారు. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో పోలీసుల తీరుపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌ను ఎందుకు ఆపారంటూ కొందరు ప్రయాణికులు, వాహనదారులు పోలీసులను ప్రశ్నించగా.. ముఖ్యమంత్రి వచ్చాడు.. మాకు పై నుండి ఆదేశాలు ఉన్నాయి. మీ వాహనాలకు అనుమతి లేదంటూ పోలీసులు నిలిపివేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ పోయే వరకు మేము వాహనాలను, నార్మల్ ప్రజలను అనుమతి ఇవ్వం అంటూ పోలీసులు తేల్చిచెప్పారు. పోలీసుల చర్యలతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదీ కాంగ్రెస్ పాలన అంటూ పెదవి విరిచారు. ఇక మెదక్ చర్చి వద్ద కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాడని చర్చి గేట్లు మూసివేశారు. దీంతో గేట్ల బయట వేలాది మంది క్రిస్టియన్లు గంటల తరబడి నిలబడిపోయారు. ఓ మహిళ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చింది. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని, సీఎం రేవంత్ రెడ్డి వల్ల సాధారణ ప్రజలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ఆమె మండిపడ్డారు.



## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం




కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.

# బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ పాలక వర్గం

### పురంధేశ్వరి సమక్షంలో చేరిన ఛైర్మన్ .. అవినీతిరహిత పాలన అందిస్తున్న బిజెపి
### మరో రెండు పర్యాయాలు అధికారం బిజెపిదే
### ఎంపి పురంధేశ్వరి స్పష్టీకరణ

రాజమండ్రి,డిసెంబర్25 : విశాఖ డెయిరీ పాలక వర్గం బీజేపీలో చేరింది. రాజమండ్రిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో డెయిరీ ఛైర్మన్ ఆడారీ ఆనంద్‌తో పాటు డైరెక్టర్లు యలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి బీజేపీ కండువాలను కప్పుకున్నారు. రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి ఆడారి ఆనంద్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. వారి తండ్రితో మా నాన్నకు అవినాభావ సంబంధం ఉందన్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత సిద్ధాంతం, క్రమశిక్షణ అవలంబిస్తూ వారి ప్రాంతంలో పార్టీని బలోపేతం చెయ్యడానికి కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోడీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, అలాగే దృఢ నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అంటూ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో కూడా బీజేపీని ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 11వ ఆర్థిక శక్తి గా ఉన్న దేశాన్ని 5వ ఆర్థిక శక్తిగా ప్రధాని మోడీ తీర్చిదిద్దారన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ట్రైబల్ మహిళను రాష్ట్రపతి చేసిన బీజేపీ.. మహిళలను ఎంతగా గౌరవిస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలకు బీజేపీ శ్రీకారం చుట్టిందన్నారు. స్వతహాగా బీజేపీలో ప్రజలు చేరుతున్నారని.. 25 లక్షల మంది ప్రజలు పార్టీలో చేరారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. చిటికెడు మట్టి కూడా గత ప్రభుత్వం విదల్చలేదని విమర్శించారు. రాష్ట్రానికి పన్ను రాయితీలు, అమరావతి నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. గడిచిన 5 ఏళ్లలో రాక్షస విధ్వంసకర పాలన చూశామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కచ్చితంగా ఏపీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. సుపరిపాలన అందించడం వల్లే బీజేపీని వరుసగా మూడుసార్లు ప్రజలు గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. బీజేపీని మరో రెండు మూడు సార్లు అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బీజేపీకి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు బీజేపీని సమర్థించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం సభలో ఎంపీ పురంధేశ్వరి మాట్లాడారు. కండువా వేసుకోవడమే కాదు.. బాధ్యతలు కూడా తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బీజేపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా రూపుదిద్దుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆమె క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వాజ్‌పేయ్ జన్మదినోత్సవం రోజున చేరికలు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి నాంది అంటూ ఆమె వ్యాఖ్యానించారు. వాజ్‌పేయ్ జీవిత ప్రస్థానంలో దేశాభివృద్ధికి, పార్టీ ఎదుగుదలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహనీయుల ఆశయాలను, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టిన రోజు వారికి అర్పించే నిజమైన నివాళులు అంటూ పేర్కొన్నారు. రాజకీయ ప్రజా జీవితంలోకి వచ్చే ప్రతి ఒక్కరూ వాజ్‌పేయ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచే విధంగా సర్వ శిక్షా అభియాన్ ద్వారా ఉచిత విద్యను ప్రవేశపెట్టిన మహనీయుడు వాజ్‌పేయ్ అంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల సభ్యత్వాలను బీజేపీ నమోదు చేయగలిగిందని వెల్లడించారు. ప్రతి వర్గంలోనూ బీజేపీ పట్ల సదుద్దేశం ఉందన్నారు. దేశంలో ఉన్న 1500 పార్టీల్లోనూ బీజేపీ భిన్నమైనదని.. అందుకనే టీ అమ్ముకునే వ్యక్తి ప్రధాని కాగలిగారని .. సాధారణ ట్రైబల్ మహిళ రాష్ట్రపతి కాగలిగిందన్నారు.



వాజ్‌పేయ్ అడుగుజాడల్లోనే ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టడానికి భారత ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. బీజేపీ నిమ్న కులాలకు, అట్టడుగు ప్రజలకు న్యాయం చేయడమే బీజేపీ అంతిమ లక్ష్యమని వెల్లడించారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అందరికంటే ఎక్కువ గౌరవించింది బీజేపీ మాత్రమేనన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చింది బీజేపీనేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఇంటిని సైతం పవిత్ర స్థలంగా మార్చిన పార్టీ బీజేపీనేనని అన్నారు.బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది బీజేపీనే అని వెల్లడించారు. కులమతాలకు అతీతంగా బీజేపీ దేశాన్ని అభివృద్ధి చేసిందన్నారు. 33 శాతం మహిళా బిల్లును ఆమోదించేట్లు చేసిన ఘనత బీజేపీదేనని.. 65 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మహిళలు గుర్తు రాలేదన్నారు. బెజవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం విజయవంతం చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ అనేక సార్లు అవమానించిందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంలోనే బాబాసాహెబ్ అంబేద్కర్‌కు భారతరత్న వచ్చిందన్నారు. బీసీ కమిషన్‌కు మోడీ ప్రభుత్వమే చట్టబద్ధత కల్పించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి స్పష్టం చేశారు.

## త్వరలో అతిషి అరెస్టుచేసే అవకాశం

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటిండచం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

మొదటిపేజీ తరువాయి..

లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడమంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.



## అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హతలేదు

మొదటిపేజీ తరువాయి..

అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది. అంబేడ్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేస్కోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

## ప్రేమ వేధింపులకు యువతి బలి

మొదటిపేజీ తరువాయి..

నుంచి ఇంటికి రాగానే యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన తల్లిదండ్రులు వెంటనే ఆమెను స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ప్రేమ పేరుతో నిఖిల్ అనే యువకుడు వేధిస్తున్నాడని, అతని వేధింపులు తట్టుకోలేక తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జవహర్‌నగర్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన కుటుంబసభ్యులు.. ఆందోళనకు దిగారు. తమ కుమార్తె మరణానికి కారణమైన యువకుడిని ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని.. నిందితుడిని అరెస్టు చేస్తామని పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

## ఆపన్న హస్తం కోసం వేడుకుంటున్న ఒంటరి వృద్ధురాలు

**సిర్పూర్ టి(ప్రజాజ్యోతి) డిసెంబర్ 26.**
సిర్పూర్ టి మండల కేంద్రంలోని బెస్త వాడలో నివసిస్తున్న కేతమ్మ అనే వృద్ధ మహిళ గత ఏడాది గా పక్షవాతంతో మంచాన పడ్డది ఆమెకి సపర్యలు చేయుటకు సంతానం లేదు కొన్ని సంవత్సరాల క్రితం భర్త కూడా మరణించాడు. కాలనీవసూలు బంధువులు వాళ్ళు వీళ్ళు సహాయంతో కాలం వెల్లదిస్తుంది కొన్ని అనారోగ్యానికి గురిన మహిళను కాలానివాసులు మానవత్వంతో అందరు కలిసి హాస్పిటల్ తీసుకెళ్లారు ఇప్పుడు తినడానికి తిండిలేక మందులకు డబ్బులులేక ఎవరైనా సహాయం చేయండి అని కన్నీటితో ఆశగా ఎదురు చూస్తున్న సమయంలో వారం క్రితం ప్రభాకర్ మేస్త్రి, దాస్ అయ్యప్ప భక్తుడు అర్.ఏం.పీ ప్రాక్టిషనర్ ముందుకువచ్చి సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని చేరవేసి వారు కూడా ఆర్థిక సహాయం చేస్తూ దాతలను ఆకర్షించే విధంగా చేశారు. స్థానిక ఎస్.ఐ కమలాకర్ 25 కేజీల బియ్యాన్ని వృద్ధు రాలుకు అందించారు. ఇంకా కొంత మంది నాయకులు స్థానికులు చేయూతనిఅందిస్తున్నారు. బుధవారం కాఘజ్నగర్ కు చెందిన భారతీయ సేన సేవ సమితి వారు మూడు వేల రూపాయలు ఆసుపత్రి ఖరులకు, మరియూ నెలకు సరిపడ వస్తువులు అందించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ప్రజాజ్యోతి న్యూస్, కాఘజ్ నగర్ రూరల్:**
కాఘజ్ నగర్ మండలం బొరిగాం గ్రామంలో ఉన్న ఈస్టర్ చర్చిలో పాస్టర్ తిమోతి జయరాజ్



గారి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్,జాన్ వెస్లీ, డేవిడ్ రాజ్, మాజీ వార్డ్ నెంబర్ అయిల్ల.శంకర్ మరియు కాలేబు, ఆసోపు, మార్క్, శాలెం రాజ్ మరియు గ్రామ క్రైస్థవ మతస్థులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి ):**
నార్నూర్ మండల కేంద్రంలోని ఇంద్రనగర్ లోని చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. క్రిస్మస్ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. త్యాగానికి ప్రతీకగా క్రీస్తు నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో %ూాజూ% డైరెక్టర్ దుర్గే కాంతారావు,దుర్గే మహేందర్, పాస్టర్ ఆనంద్, అన్నా భావు సాఠె అధ్యక్షులు కొర్రల మహేందర్, లింగన్న, ప్రవీణ్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మణుధర్మ శాస్త్ర మనుస్మృతి దహనం

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 25 ( ప్రజాజ్యోతి )**
మాదిగల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్మల్ పట్టణంలో సంఘ నాయకులు మణుధర్మ శాస్త్ర మనస్మృతిని దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు



మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలుతో ప్రతి వర్గానికి న్యాయం జరిగిందన్నారు. మనిషిని మనిషిగా చూడని, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థని ప్రోత్సహించే మనుధర్మ శాస్త్రం మాకొద్దంటు, 1927 డిసెంబర్ 25న డాక్టర్ అంబేద్కర్ తన అనుచరులతో కలిసి మహద్ పట్టణంలొ సత్యాగ్రహ సదస్సు జరిగాక, అక్కడే ఒక చితి పేర్చి మనుస్మృతి దహన క్రతువుని నిర్వహించారు. ఇదే మనుస్మృతి దహన భూమి, బ్రహ్మనీయ సంస్కృతిని తగలబెట్టండి, అంటరానితన్నాని రూపుమాపండి వంటి నినాదలతో ఈ కార్యక్రమం జరిగిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 25 మనుస్మృతి దహన దినంగా జరుపుకుంటారన్నారు. ఇందులో మాదిగల అంబేద్కర్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నిగులపు లింగన్న, జిల్లా అధ్యక్షుడు అడ్డిగ లక్ష్మణ్, కత్తి విష్ణు, బొడ్డు నరేష్, కత్తి నవీన్ తదితరులు ఉన్నారు.

## ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

### పంపిణీ చేసిన నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ

**నిర్మల్ అర్బన్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):**
ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఉచితంగా టెట్ పుస్తకాలను నిర్మల్ జిల్లా గ్రంథాలయ







చైర్మన్ అర్జుమంద్ అలీ పంపిణీ చేశారు. టెట్ నమూనా పరీక్షను నిర్వహించి సుమారు 100 మందికి పైగా విద్యార్థులకు మెటీరియల్ అందజేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మదియా పాఠశాల యజమాన్యం ఎహేతేషాం ఉ ద్దీన్, మహమ్మద్ అజ్మత్ అలీ, సలీం ఖాన్, సిరాజ్, ఖిజర్, అహ్మద్ సాహిల్, షేక్ నబి, అన్సార్, ఇశ్రార్, రిజ్వాన్ తదితరులు ఉన్నారు.

## క్రిస్మస్ ప్రపంచానికి ప్రత్యేకం: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):**
క్రిస్మస్ పండుగ ప్రపంచానికి ప్రత్యేకమని బెల్లంపల్లి ఎమ్మెల్యే



గడ్డం వినోద్ అన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాస్టర్ ప్రవీణ్ తో కలిసి చర్చి లో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలుప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు. కల్వరి చర్చి లో జరుగు తున్న వేడుకలు చూస్తుంటే నాకు చిన్నప్పటి రోజు లుగుర్తుకొస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పర్వదిన మన్నారు.ప్రజలందరు ఒకే రోజు జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు.ప్రజలందరూ సుఖశాంతులతోజీవించాలనేదే ఏసుక్రీస్తు కోరుకునేవారన్నారు.అంతకు ముందు చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ ఛైర్పర్సన్ జక్కుల శ్వేత,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్, బెల్లంపల్లి ఏ సీ పీ ఏ





రవికుమార్ ,ఆర్డీఓ పి హరికృష్ణ,టీ పీ సీ సీ లీగల్ సెల్ స్టేట్ వైస్ చైర్మన్ కాంపెలిఉదయ్ కాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులుబండి ప్రభాకర్ యాదవ్, ముత్తినేని రవికుమార్ ,దుర్గం గోపాల్, ముత్తె భూమయ్య,లతో పాటు వేలాది మంది క్రైస్తవులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ



అన్నదాన కార్యక్రమం 303 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 303 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత లాహోటి డ్రెస్సెస్, బెల్లంపల్లి యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత లాహోటి దాము, జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
రామకృష్ణాపూర్ పట్టణంలోని ఇండియా మిషన్ జైన్ చర్చిలో బుదవారం క్రిస్మస్ వేడుకలను చర్చి సెక్రటరీ జి.దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే క్రైస్తవులు తరలివచ్చి ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈ సందర్భంగా స్థానిక చర్చి పాస్టర్ రవి రఘుయెలు దైవ సందేశం అందించారు. దేవుడు తన కుమారుడైన యేసు ప్రభువును భూమిపైకి పంపించిన రోజు క్రిస్మస్ అని, క్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్ పండుగ అని అన్నారు. ప్రభువైన ఏసు ఈలోకాన్ని ఎంతగానో ప్రేమించాడని, ఆయన ఆచార్యకర్త, ఆలోచన కర్త గల దేవుడని, ఈ సమాజానికి అధిపతి అని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకొని నడుచుకోవాలని సూచించారు. ప్రభువుకు మరణం లేదని, ఆయన మాటల్లో జీవముందని, సమాజ రక్షకుడిగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ప్రభువు చూపిన మార్గాలను అనుసరించడం ముఖ్యమని ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశమని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఏసుక్రీస్తు గీతాలతో పిల్లలు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరిని



ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో చర్చి వైస్ ప్రెసిడెంట్ డి భాస్కర్, ట్రెజరర్ మిట్టపల్లి సంతోష్ కుమార్, ఆర్ కరుణాకర్, జి.దావీదు, వి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
సింగరేణి కార్మికులకు సొంతింటి కల, పెరిక్స్ పై ఐటి మాఫీ మారుపేరుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి సంతకాల సేకరణలో భాగంగా బుధవారం



ఆర్కెపి సిహెచ్పి లో కార్మికుల సమక్షంలో వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సిఐటియు కల్పిస్తున్న ప్రచారం అవగాహన మేరకు కోల్ బెల్టు ప్రాంతానికి వచ్చే ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి సైతం సింగరేణి కార్మికుల సొంతింటి కల, అలవెన్స్ లపై ఐటి మాఫీ మారుపేర్ల సమస్యలపై ప్రస్తావిస్తామని అన్నారే తప్ప వాటి పరిష్కారానికి ఆదేశాలు మాత్రం ఇవ్వడం లేదని చివరకు అసెంబ్లీ సమావేశాలలో సింగరేణిపై చర్చించలేదన్నారు. ఇప్పటికే సింగరేణి కి రావాల్సిన బకాయిలు పేరుకుపోతున్న ఏ ప్రజాప్రతినిధులు కూడా దాని గురించి పట్టించుకోవడంలేదని, సింగరేణి రావాల్సిన బకాయిలు ఇప్పించే సంస్థను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రజాప్రతినిధులపై సింగరేణి అధికారులు ఒత్తిడి తేవాలన్నారు.ఈ నెలలో సిఎండి తో జరిగే స్ట్రక్చర్ సమావేశంలోనైన తప్పకుండా సొంత ఇంటి కల అలవెన్స్ లపై మారుపేరుల సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.గెలిచిన సంఘం సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతిపక్షంగా సిఐటియుగా ఒత్తిడి తేస్తామని, ప్రతినెల జరగాల్సిన స్ట్రక్చర్ సమావేశాలపై గెలిచిన యూనియన్లు దృష్టి పెట్టి యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి ఆయా ఏరియాల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య ఆర్గనైజర్లు బద్రి.ఆదర్ష్, లింగాల.రమేష్, అలవాల.సంజీవులు, సిహెచ్పి కార్మికులు పాల్గొన్నారు.

## అమితాషా వ్యాఖ్యాయాలను ఖండిస్తూ నార్నూర్ మండల కేంద్రంలో బుధవారం భారీ నీరసన ర్యాలీ

**నార్నూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి )**
భారత దేశ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా బేషరత్తు గా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నీ అవమానించిన అమిత్ షా తన మంత్రి పదవికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని లేనిపక్షంలో దళిత,ఆదివాసి, బహుజన మరియు అన్ని వర్గాల ప్రజాలు విద్యార్థి యువజన ఉద్యోగ ఉపాధ్యాయ మహిళ కార్మిక కర్షక సంఘాలతో కలిసి ఉద్యమాన్ని చేపడతాంమని బుధవారం నార్నూర్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ పేర్కోవడం జరిగింది.
ఈ సందర్భంగా లార్డ్ బుద్ధ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ విద్య వేత బాలాజీ కాంబ్లే,లోకండే చంద్రశేఖర్ లు మాట్లాడుతు పార్లమెంట్లో దేశ హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నీ అవమానించేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని అన్నారు దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉండి,దేశ హెూం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా అంబేద్కర్ పేరు కంటే దేవుడి పేరును జపిస్తే ఏడు జన్మల స్వర్గం ప్రాప్తిస్తుందంటూ అంబేద్కర్ పేరును అవమానపరిచేలా మాట్లాడిన అమిత్ షా అంబేద్కర్ కు ఈ దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఒకవేళ అంబేద్కర్ ను అవమానించిన అమీషా క్షమాపణ చెప్పని పక్షంలో అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు బుద్ధి జీవులు కార్మిక కర్షక వర్గాల ప్రజలు ప్రజా సంఘాలు కుల సంఘాలు అందరినీ కలుపుకొని ప్రజా ఉ ద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గే కేశవ్,కంబ్లె బాలాజి, లోకండె చంద్రశేఖర్, జాదే నాందేవ్, మహిళలు రుకమాబాయ్, పద్మబాయ్ తదితరులు పాల్గొన్నారు...



## శబరి మాత ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు

**బోథ్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**
బోథ్ మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమ సభ్యులు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోథ్ శబరిమాత ఆశ్రమ షెడ్డు నిర్మాణానికి నిధులు విడుదల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని ఆశ్రమ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ జాధవ్ మాట్లాడుతూ మాత



ఆశిర్వాదాంతో ఎమ్మెల్యే అయ్యాయని కచ్చితంగా ఆశ్రమ సేవలో భాగమవుతానని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్, జనరల్ సెక్రటరీ ఎలుక రాజు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ జాధవ్ యువసేన కబడ్డీ టౌర్నమెంట్ పోటీలు

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 25 డిసెంబర్**
బజార్ హత్నూర్ మండల కేంద్రంలో అనిల్ జాధవ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో యువ నాయకులు శరత్ కృష్ణ చొరవతో భగత్ వినోద్ స్మారక కబడ్డీ పోటీలు ఈరోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి మండల పోలీసు అధికారి (ఎస్సై అప్పారావు ) హాజరయి





ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై అప్పారావు తో పాటు మండల నాయకులు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల కన్వీనర్,, రాజారామ్,,, మాజీ నెట్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న మాట్లాడుతు....యువత చెడు మార్గలను వదిలి సన్మార్గం లో నడవాలని సూచించారు... అంతేకాకుండా క్రీడలతో శారీరకంగా మానసికం ఉల్లాసం కలుగుతుందన్నారు... అంతకు ముందు బీ ఆర్ స్ పార్టీ సినీయర్ నాయకుడు.. భగత్ వినోద్ ఇటీవలే గుండె పోటు తో అకాల మరణం చెందడం తో అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.... పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయింది అని గుర్తుకు చేసుకున్నారు.... అనంతరం బజార్ హత్నూర్ -బుతాయి ఇరు జట్ల మధ్య జరిగే మ్యాచ్ కు టాస్ వేసి పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు...ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అనిల్ జాధవ్ యువసేన వీర అభిమానులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారి శత జయంతికార్యక్రమం

### ప్రధాన మంత్రిగా వాజ్ పేయి దేశా నికి చేసిన సేవలు చిరస్మరణీయం

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 25 డిసెంబర్**
బజార్ హత్నూర్ మండల కేంద్రంలో 'దివంగత ప్రధాన మంత్రి అటల్ బిహారీ శత జయంతిని పురస్కరించుకుని వాజపేయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు,అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలోని సమస్యలపై అనర్గళంగా మాట్లాడి ఉత్తమపా



ర్లమెంటేరియన్ గా దేశానికి సుపరిపాలన అందించి, దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి అత్యుత్తము ప్రధానిగా అటల్ బిహారీ వాజ్పాయ్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. అటల్ బిహారీ వాజపేయి తిరుగులేని నాయకుడిగా, గొప్ప వక్త గా, అద్భుతమైన దార్శనికుడిగా , కవి, రచయితగా అంతకుమించి మంచి పాలకుడిగా చరిత్రకెక్కారని, భారతదేశాన్ని బలోపేతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి అటల్ బిహారీ వాయిపేయి తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. భరతమాత వైభవాన్ని తిరిగి తీసుకురావడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న అటల్ జీ తిరుగులేని సూత్రాలతో దేశంలో సుపరిపాలన అందించారని గుర్తు చేసుకున్నారు.అటల్ బాటలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ మేకల వెంకన్న, మాజీ జెడ్పిటిసి కొత్త శంకర్, మాజీ ఎంపీపీ ఆత్రం నాగరావ్ మాజీ సొసైటీ చైర్మన్ సూది నందు మాజీ మండల కన్వీనర్ నానం రమణ, చట్ల ఉత్తం, ఓరిని వెంకటరమణ, శ్యామ్ సుందర్,దినేష్, భూషణ్, సూది వినాయక్, చాకటి మహేష్, పాముల జై కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నాగర్ కర్నూల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి



జిల్లా కేంద్రంలోని ఎంబి చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.డాక్టర్ రెవరెండ్ విజయ్ భూషణం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా వారం రోజుల క్రితమే చర్చిని ముస్తాబు చేసి గత మూడు రోజుల నుండి ప్రతిరోజు రాత్రిపూట క్రీస్తు పుట్టుకను గురించి పాటల ద్వారా ఇంటింటికి తిరుగుతూ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య ప్రసంగీకులుగా డాక్టర్.రెవరెండ్ విజయ్ భూషణం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ 120 ఏళ్ల చరిత్ర గల %వీదీ% చర్చిలో వాక్యోపదేశం చేయడం దేవాది దేవుని కృప మాత్రమేనని అన్నారు.చర్చికి విచ్చేసిన క్రైస్తవులనుద్దేశించి మాట్లాడుతూ క్రిస్టిమస్ అంటే జగత్ రక్షకుడు ఉదయించుట అని,క్రీస్తును ఆరాధించడమని అన్నారు.ప్రతి ఒక్క క్రైస్తవుడు లోకానుసారమైన వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా భయ భక్తులతో ప్రభువైన క్రీస్తును ఆరాధించాలని అన్నారు.తన తండ్రి ఆజ్ఞ మేరకు ప్రభువైన క్రీస్తు ఈ లోకంలోని ప్రజలందరి పాపపరిహార్థ నిమిత్తమై ఈ భూమిపైకి వచ్చారని అన్నారు.కార్యక్రమం అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు.
కార్యక్రమంలో చర్చి చైర్మన్ పి.సంపత్ కుమార్, సెక్రెటరీ విజయకుమార్,సంఘ పెద్దలు బి.ఎన్. ఏలియా, కేఎస్.జోసెఫ్,నతానియల్,బెంజిమెన్, క్రైస్తవ సోదర, సోదరీమణులు సుమారు 500 మంది పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పాలసీ స్టడీ కమిటీ మెంబర్ గా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):
ఎంఎస్ఎంఈ పాలసీ 2024 – స్టడీ కమిటీ సభ్యునిగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఎంపికయ్యారు.
బీసీలు(వెనకబడిన వర్గాలు) సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేయడంతో పాటు... బీసీలకు పారిశ్రామికవేత్తలుగా అవకాశాలు కల్పించి, వారిని అభివృద్ధి పథంలో నడిపించడంలో భాగంగా ఎమ్మెస్ఎంఈ పాలసీ 2024 స్టడీ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసింది. ఇందులో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు ఇతర సభ్యులుగా రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వేములవాడ



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో పాటు బీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ , బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , రిటైర్డ్ ఐఏఎస్ లు చిరంజీవులు, ప్రభాకర్, దినకర బాబు ఇతర సభ్యులు చుక్కా కొండయ్య, అలోక్ కుమార్, మల్లయ్య బాబు లతో కలిపి మొత్తం 15 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానంగా బీసీలు పరిశ్రమలను స్థాపించడంలో వెనుకబడటంతో... ఒక కమిటీ వేసి బీసీలు ఎక్కువ సంఖ్యలో చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు స్థాపించేలా వారికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందజేస్తూ తగిన సౌకర్యాలు కల్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే కమిటీ ఏర్పాటులో ముఖ్య ఉద్దేశమని, ఈ కమిటీ ఈ అంశాలు అన్నింటి పైనా అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు తెలిపారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే తనను కమిటీలో సభ్యునిగా ప్రకటించిన సీఎం రేవంత్ తో పాటు మంత్రులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

## నేడే క్యాంప క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్

నాగర్ కర్నూల్, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)



గత రెండు రోజులుగా జరుగుతున్న క్యాంప క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరింది.గత రెండు రోజులుగా జరిగిన పోటీల్లో విజేతలతో నేడు సెకండ్ లీగ్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్,రెండు సెమి ఫైనల్స్ మ్యాచ్లు జరుగుతాయి.చివరగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని మ్యాచ్ నిర్వాహకులు హొదేకార్ నవీన్,పెద్ది సతీష్ లు తెలిపారు.నేడు చివరి మ్యాచ్ ఫైనల్ లో గెలిచిన జట్టుకి మొదటి బహుమతి 20వేల రూపాయలు,రెండవ విజేతకి 10 వేల రూపాయలు,మేన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. నేటి కార్యక్రమానికి రిలయన్స్ క్యాంపస్ సేల్స్ మేనేజర్ పి.ఆర్. కె. రావు, ఏరియా సేల్స్ మేనేజర్ ప్రియదర్శిని,డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ లు హాజరవుతారని నిర్వహకులు తెలిపారు. నేటి కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి ఖాజ,సురేష్, జెడి. నరేష్ కామెంటరీ సచిన్ మరియు క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 27 నుండి హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్దిఖ్ చీస్తి,యాబా దర్గా 52 వ ఉర్సు ఉత్సవాలు

జడ్చర్ల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ ప్రక్కన వెలిసిన హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్దిఖీ చీస్తి మిర్జాయి యాబా దర్గా 52 వ ఉర్సు ఉత్సవాలు డిసెంబర్ 27 నుంచి ప్రారంభం కానున్నాయని దర్గా సజ్జాదా ముతవలి పీఠాధిపతి కిజర్ బిన్ హస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు,ఈ నెల 27 న గుసులే షరిఫ్ 28 న గంధోత్సవం (సందల్) సాయంత్రం 6:00 గంటలకు రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై గంజ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి కరెంట్ ఆఫీస్ రోడ్డు మీదుగా మదిన తులాం రోడ్డు నుంచి పెద్ద ఎత్తున దర్గా వద్దకు చేరుకుంటుందని పేర్కొన్నారు,గంధం సమర్పించిన అనంతరం అన్నదానం ఉంటుందని దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హస్సేన్ పేర్కొన్నారు,29 న దీపారాధన 30న ఖత్మే ఖూరన్ కార్యక్రమలు జరుగుతాయి అని పేర్కొన్నారు,ఈ ఉర్సు ఉత్సవాలకు జడ్చర్ల నియోజకవర్గం నుండే కాకుండా హైదరాబాద్, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు, దర్గాలో తమ మొక్కులు చెల్లిస్తారు అని అన్నారు, దర్గాలో ఆవరణలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హస్సేన్ వెల్లడించారు,

# వైభవంగా మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు

### ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టిన బిజెపి శ్రేణులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి గారి శతాబ్ది జయంతి ఉత్సవాలను నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి గారి శతాబ్ది జయంతిని పురస్కరించుకొని మక్తల్ మండల కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా జయంతి సందర్భంగా రామ్ లీలా మైదానంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి మైదానం మొత్తము చీపుర్లతో ఊడ్చి చెత్తను మొత్తం ఎత్తివేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గారు రాజకీయాల్లో నీతినిబద్ధతలతో, నియమ నిష్ఠలతో రానించవచ్చునని ఆచరించి చూపారు. క్రమశిక్షణ చిత్తశుద్ధి కలిగిన ఆయన జనసంఘ్ కార్యదర్శిగా



సేవలందించారు. భారత రాజకీయాల్లో ప్రత్యామ్నాయ పార్టీని, సిద్ధాంతాలను, విధానాలను పరిచయం చేశారు. జవాబు దారితనము, చట్టబద్ధ పాలన, సమర్థత, మెరుగైన ఆర్థిక నిర్వహణ, మానవ హక్కుల్ని కాపాడటం, సమర్థ వ్యవస్థల నిర్మాణం వంటి సుపరిపాలనాంశాల ప్రాతిపదికగా ప్రభుత్వాన్ని నడిపారు. జాతీయ గ్రామీణ రహదారులు, టెలికాం, మౌలిక వసతులు విమానాశ్రయాలు వంటి కీలక రంగాల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా విస్తృత రహదారి వ్యవస్థను నిర్మించిన ఘనత వారి సొంతం అని కొనియాడారు. భావితరాల ప్రగతిలో వికసిత్ భారత నిర్మాణంలో ఆయన ఎప్పటికీ



జీవించి ఉంటారు. వాజ్పేయిగారి స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు సమగ్రంగా అందించాల్సిన అవసరం ఉంది. వాజ్పేయి గారి విలువలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్ని స్వామి,బలరాం రెడ్డి, కల్లూరి నాగప్ప, దేవర్ ఇంటి నరసింహారెడ్డి, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్ , కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ ,కౌన్సిలర్ కొండయ్య సూర్య ఆంజనేయులు, సుకన్య శేఖర్, రేణుక నరసింహ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, లింగం,బీజేవైఎం మండల అధ్యక్షుడు నరసింహ, నాగరాజు, రంగుల ఆంజనేయులు, రాజు, అశోక్, నరసింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న కర్ణాటక దొంగలు రిమాండ్

### దొంగల నుండి 15 గొర్రెలు రికవరీ బాధితులకు అప్పగింత: సీఐ చంద్రశేఖర్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):
తరచూ పంట పొలాల వద్ద ఆపినటువంటి గొర్రెల మందలపై ఎవరూ లేని సమయంలో




గుర్తుతెలియని దుండగులు మందలోకి చొరబడి తమ గొర్రెలను దొంగలిస్తున్నారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టడంతో ఎట్టకేలకు ముగ్గురు దొంగలను పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ చంద్రశేఖర్ తెలిపారు. మక్తల్ మండలం చందాపూర్, దండు గ్రామాల సమీపంలో పంట పొలాలలో ఆపి ఉ న్నటువంటి గొర్రెల మందలలో గొర్రెలు దొంగతనానికి గురి అవుతున్నాయని మక్తల్ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే దొంగలను పట్టుకునేందుకు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక బలి చక్రపురం తండాకు చెందిన ముగ్గురు వ్యక్తులు గొర్ల దొంగతనానికి వచ్చి పట్టుబడ్డారు. ఐదు రోజుల క్రితం దండు గ్రామ పరిధిలో ఆగిన గొర్రెలో 15 గొర్రెలు ఎత్తుకెళ్ళగా పట్టుబడ్డారు. వారు ఉపయోగించిన సుమో వాహనాన్ని మక్తల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు,మక్తల్ కు చెందిన కురువ సాబెణ్ణ చందాపూర్ గ్రామ శివారులో రొడ్డు పక్కన ఉన్న పొలంలో గొర్రెలను ఆపి చుట్టూ వలకట్టి నిద్రిస్తున్నాడు. రాత్రి సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెల మందలు ఆగిన స్థలానికి కొద్ది దూరంలో టాట సుమో వాహనంలో వచ్చారు. వాహనం నుంచి కొందరు వ్యక్తులు దిగి గొర్రెల మందకు దగ్గరకు వచ్చి గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసుకున్న మక్తల్ పోలీసులు కేసు ఛేదించి దొంగలను రిమాండ్ కు తరలించినట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఎస్సై 2 ఆచారి, ఏఎస్ఐ శంకరయ్య, హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య, కానిస్టేబుల్స్ అశోక్, శ్రీకాంత్, హోమ్ గార్డ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మ్యాన్ హోల్

### -పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

నాగర్ కర్నూల్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సి ఎన్ ఆర్ పాఠశాల సమీపంలో ప్రధాన రహదారిపై మ్యాన్ హోల్ పగిలిపోయి ప్రమాదకరంగా మారింది.



రోడ్డుపై వెళ్లే వాహనదారులు,వాదచారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన మ్యాన్ హోల్ ను మరమ్మతులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శతాబ్ది జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బుధవారం వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి వాజ్ పేయి రాజకీయాలలో నీతి నిబద్ధతతో, నియమ నిష్టలతో రాణించారని, క్రమశిక్షణ చిత్తశు ద్ధి కలిగిన ఆయన జనసంఘ్ కార్యదర్శిగా సేవలందించి,భారత రాజకీయాల్లో ప్రత్యామ్నాయ పార్టీని, సిద్ధాంతాలను, నినాదాలను పరిచయం చేశారని అన్నారు.జవాబుదారీ తనం చట్టబద్ధ పాలన, సమర్ధత, మెరుగైన ఆర్థిక నిర్వహణ, మానవ హక్కుల్ని కాపాడడం,సమర్ధ వ్యవస్థల నిర్మాణం వంటి సుపరిపాలనాంశాల ప్రాతిపదికగా ప్రభుత్వాన్ని నడిపించారన్నారు.జాతీయ గ్రామీణ రహదారులను, టెలికాం, మౌలిక వసతులను, విమానాశ్రయాలు తదితర రంగాల్లో సాహెూసోపేత నిర్ణయాలు తీసుకున్నారని,స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా విస్తృత రహదారి వ్యవస్థను నిర్మించిన ఘనత వారి



సొంతమని కొనియాడారు.భావి భారత ప్రగతిలో వికసిత్ భారత్ నిర్మాణంలో ఆయన ఎప్పటికీ జీవించి ఉంటారని,ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు సమగ్రంగా అందించాల్సిన అవసరం ఉ ందని, వారి విలువలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి,కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చందు,టౌన్ ప్రధానకార్యదర్శి ప్రమోద్, సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్, యుగంధర్ రావ్,ఓబీసీ మోర్చా నాయకులు లక్ష్మణ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు

అడ్డాకుల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)

మాజీ ప్రధానమంత్రి వాజ్ పేజ్ పెయి జయంతి వేడుకలను అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు




అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి సూర్యనారాయణ, చరణ్ సింగ్, బొక్క సురేష్, చాకలి గోపి, తిరుపతయ్య, రాఘవ రెడ్డి, రాములు, హరికృష్ణ, కమ్మరి రవి, మోడల రంజిత్, రామ్ రెడ్డి, వాకిటి వెంకటేష, జిల్లెల్ల నాగిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యశోధన కర్త విజయకుమార్ కు సన్మానం

నాగర్ కర్నూల్. డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)

బాపు బాటలో సత్యశోధన అనే అంశంపై 1000 కిలోమీటర్ల పాదయాత్రను చేపట్టిన విశ్రాంత డిఇఓ




విజయకుమార్ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున జోగులాంబ దేవాలయంలో ప్రారంభించి ఈనాటి వరకు 85 రోజులు 936 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేసుకుని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేసారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ గాంధీ తన నిడారంబర జీవితంలో అహింసా సిద్ధాంతాలతో ప్రపంచాన్ని తన వైపుకు మలుపుకున్నారని దేశ స్వాతంత్రోద్యమానికి నాయకత్వం వహించారని వారి ఉద్దేశాలు చేనేత వస్త్రధారణను ప్రోత్సహించుట,మద్యం మత్తుమందు వాడకాలను నివారించుట,స్వదేశీ వైద్యం ఆయుర్వేదమును అందించుట,సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుట,యోగ పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యం వైపు మరలిచ్చుట నైతిక ఆధ్యాత్మిక విలువలతో కూడిన వైవిధ్య కృషి సులుపుట,నైతిక ఆధ్యాత్మిక విలువలను విలువలతో కూడిన విద్యపై కృషి సలుపుట ప్రకృతి పర్యావరణం జీవవైవిధ్యాన్ని కాపాడుట పని సంస్కృతిని పెంపొందించుట సత్యం అహింస పునాదులుగా సమ సమాజ స్థాపనకు అడుగులు వేయుట అనే వాటి పై ప్రజల్లో తీసుకువెళ్లి యువతను ఆయా అంశాలు చేపట్టేటట్లు ప్రోత్సహించుటకై అకుంఠిత దీక్షతో ఎటువంటి లాభ పేక్ష లేకుండా కార్యక్రమాల్ని చేపట్టారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,,వార్డెన్ చెన్నయ్య,పాండు, మదన్మోహన్,నరసయ్య,వీరేశలింగం,కళాధర్ శర్మ, బాస వెంకటేశ్వర్లు,హసన్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ డ్రైవర్ రామస్వామి అంత్యక్రియలు పూర్తి

-నివాళులు అర్పించిన అడిష్నల్ ఎస్ పి రామేశ్వర్

నాగర్ కర్నూల్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)
జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా ఎస్పీ డ్రైవర్ రామస్వామి అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి.
రామస్వామి అంత్యక్రియలకు జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ హాజరై ఘన నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో నగర్ కర్నూల్ జిల్లాలోని సిఐలు,ఆర్ ఐ లు,ఎస్ఐ లతో పాటు నాగర్కర్నూల్ జిల్లా నుండి దాదాపుగా 300 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.



## మద్దూర్ బస్ స్టాండ్లో అపరిశు భ్రంగా మరుగుదొడ్లు

పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్25:
నారాయణపేట జిల్లా మద్దూర్ బస్టాండ్ లో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి.బస్ స్టాండ్లు ప్రయాణికులకు ముఖ్యమైన కేంద్రాలు.అయితే,మద్దూర్ బస్ స్టాండ్లలో మరుగ ుదొడ్ల పరిస్థితులు చాలా దారుణంగా ఉ న్నాయి.అపరిశుభ్రత,నీరు లేకపోవడం,దుర్వాసన



వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.అపరిశుభ్రమైన మరుగుదొడ్ల వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది.ముఖ్యంగా, జ్వరం, వామితం,అతిసారం వంటి జీర్ణవ్యవస్థ సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువ.ప్రజా రవాణా వ్యవస్థలో భాగంగా మరుగుదొడ్లు ప్రాథమిక సౌకర్యం.ఈ సౌకర్యం లేకపోవడం లేదా అపరిశుభ్రంగా ఉండటం ప్రజలకు అవమానకరంగా అనిపిస్తుంది.ముఖ్యంగా ఈ మరుగుదొడ్లకు నీరు సౌకర్యం లేదు కాబట్టి నేను శుభ్రం చేయలేకపోతున్నానని అక్కడున్న వర్కర్ చెప్తున్నారు.కావున అధికారులు స్పందించి మద్దూర్ బస్టాండ్ లో ఉన్నటువంటి మరుగుదొడ్లను శుభ్రం చేయించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# వాజ్ పేయ్ సేవలు మరువలేనివి

తొర్రూరు, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి )

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి వేడుకలు బుధవారం తొర్రూరు లో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అటల్ జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అద్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించిన అటల్ జీ అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ప్రధానమంత్రి స్థాయికి ఎదిగాడని, జాతీయ వాద సిద్ధాంతాన్ని ఆకలింపు చేసుకుని ఆరెస్సెస్,జనసంఘ్ వంటి సంస్థల్లో పనిచేసి జనతా పార్టీ తో కలిసి దేశంలో కాంగ్రెస్సేతర తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అని తెలిపారు.బీజేపి పార్టీ ని స్థాపించి అతి తక్కువ కాలంలో దేశంలో అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వాజ్ పాయ్ కే దక్కింది అని తెలిపారు.వాజ్ పాయ్ ప్రధానమంత్రి గా ఉన్న పదేళ్ళు అభివృద్ధి ని పరుగులెత్తించారని,ధేశంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జాతీయ రహదారుల నిర్మాణం,స్వర్ణ చతుర్భుజీ రోడ్లు, గ్రామీణ సఢక్ యోజన పథకం కింద ప్రతీ గ్రామానికి రహదారుల నిర్మాణం చేశారు అని, ఇంటర్నెట్,సెల్ ఫోన్ వంటి వాటిని మన దేశంలో పరిచేసి టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేశారు అని తెలిపారు.పోఖ్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి భారతీయ శాస్త్రవేత్త ల సత్తాను ప్రపంచానికి



చాటి చెప్పారు అని, కార్గిల్ లో దాయాది పాకిస్థాన్ దొంగ చాటుగా భారత భూభాగాన్ని దురాక్రమించాలని పన్నాగం పన్నితే పాక్ ను చిత్తు చిత్తుగా ఓడించి పాక్ సేనలను తరిమి తరిమి కొట్టి భారత సైన్యం పరాక్రమాన్ని మరోసారి నిరూపించిన ఘనత వాజ్ పాయ్ కే దక్కింది అని, అభివృద్ధి -సుపరిపాలనకు మారుపేరుగా ఆయన పాలనాకాలం కొనసాగింది అని,వాజ్ పాయ్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న నరేంద్ర మోడీ అనునిత్యం పేదల సంక్షేమం కోసం, అభివృద్ధి మంత్రాన్ని జపిస్తూ భారత్ ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు క్రృషి చేస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్,రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రాంబాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కా గు నవీన్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ సందీప్,గంధం రాజు,సిహెచ్.శ్రీనివాస్, కడెం యాకయ్య, మచ్చ ఉదయ్,బొల్లు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతజాతి గర్వించదగిన నేత వాజ్ పేయి..!




-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.కే.రాంబాబు

సంగెం,(ప్రజాజ్యోతి): బలమైన భారత్ కోసం అటల్ జీ చేసిన కృషి తాము మరువలేమని,వాజ్ పేయి విజన్,మిషన్ భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తాము నిర్మించేందుకు స్ఫూర్తిగా నిలుస్తుందని బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు అన్నారు.బుధవారం రోజున 16వ డివిజన్ ధర్మారంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ డివిజన్ అధ్యక్షులు అశ్విని కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రూప శిల్పి బిజేపీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భారతరత్న,మాజీ ప్రధాని, కాషాయ కార్యకర్తలకు మార్గదర్శి, మృదుస్వభావి, బ్రహ్మచారి,అజాత శత్రువు, అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతి సందర్భంగా పండ్ల పంపిణీ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు పాల్గొని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో అరె కుమార్,జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి,సుంకరి రాజు,సంకతాల శ్రీనివాస్,జాలిగాపు రాంప్రసాద్,బైకని వెంకటేష్,బండారి నాగరాజు, పొలబోయిన నవీన్,బొమ్మడ్లపెల్లి విజయ్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

- మరిపెడ ఎస్సై సతీష్
- తాసిల్దార్ సైదులు



మరిపెడ,డిసెంబర్25(ప్రజాజ్యోతి) అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మరిపెడ ఎస్సై సతీష్,తహశీల్దార్ సైదులు హెచ్చరించారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో నరసింహుల పేట తహసిల్దార్ నాగరాజులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో,గ్రామాల్లో ఏదైనా నిర్మాణ అవసరాలు వుంటే సంబంధిత అధికారులు పంచాయతీ సెక్రటరీ, ఇందిరమ్మ గృహాలైతే సంబంధిత అధికారులను సంప్రదించి ఎన్ని ట్రిప్పుల ఇసుక అవసరమో దరఖాస్తు చేసుకోవాలని అనుమతులు వచ్చాకే ఇసుకను తరలించాలని, అనుమతుల మాటున అక్రమంగా ఇసుక రవాణాకు తేరలేపితే ట్రాక్టర్ డ్రైవర్,యజమాని పై కేసులు తప్పవన్నారు. ఇసుక అక్రమంగా తరలించడానికి నియంత్రించేందుకు పోలీసు రెవెన్యూ గనుల శాఖల అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని,అక్రమంగా ఇసుక తరలించే ప్రాంతాలను 24 గంటలు పర్యవేక్షిస్తామన్నారు.రాత్రులు ఇసుక అక్రమ రవాణా చేస్తూ డంపులు చేస్తున్నారని అటువంటివి ఏమన్నా ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఎస్సై,తాసిల్దార్ కోరారు. అక్రమ రవాణా జరుగుతుంటే అడ్డుకునే అధికారుల పై దాడులకు తెగబడుతున్నారని అటువంటి వారిపై గట్టి చర్యలు ఉంటాయని తానంచర్లలో ఓ వీఆర్ఏ పై జరిగిన దాడి ఘటనను ఉదహరించారు.దాడి చేసిన వారు కటకటాల పాలయ్యారని గుర్తు చేశారు.రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు,సరైన పత్రాలు లేకుండా రోడ్డు ఎక్కిన ట్రాక్టర్ల పై చర్యలు తప్పవు అని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు రెవెన్యూ,మైనింగ్ అధికారులకు తప్పక సహాయ సహకారాలు అందిస్తామని మరిపెడ ఎస్సై, మరిపెడ తహసిల్దార్ తెలిపారు.

# అంటరాని తనాన్ని రూపు మాపాలి

జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ బోట్ల శ్రీనివాస్.



రాయపర్తి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి. సమాజంలో అంటరాని తనాన్ని రూపుమాపాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంతటి వారైనా మైనారిటీ కులాల పట్ల చిన్న చూపు చూస్తే కఠినంగా వ్యవహరిస్తామని బీసీ హక్కుల సాధన సమితి వ రంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల శ్రీనివాస్ హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ మనుస్మృతి ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మనుస్మృతి నీ వందల వేల సంవత్సరాలుగా భారత దేశంలో ఆధిపత్య కులాలు అమలు చేశాయనీ,దాని ఫలితమే దేశంలో అంటరానితనం, వివక్ష ,చదువు, భూమి లేకపోవడం జరిగిందనీ అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడిన బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మనుస్మృతి ని తగులు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజావెల్లి ప్రసాద్,కొమ్ము రాజు,కాసుల శ్రీధరాచారి,బోట్ల భరత్, ఎండీ యూసఫ్, మెడీ శ్రీను, రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు

*మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్.



రాయపర్తి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి. రాయపర్తి మండలం జగ న్నాథ్ పెల్లి గ్రామం గన్నారం గట్టికల్లు గ్రామంలో బిజెపి సభ్య త్వ నమోదు కార్యక్రమంలో భా గంగా బుధవారం మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో బూతు అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది .దీనికి సంస్థ గత మండల ఎన్నికల అధికారి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ పాల్గొని 164, 185, 184 బూత్ అధ్యక్షులుగా అబ్బరబోయిన ప్రవీణ్ ,సోడియం సురేష్ చిర్ర నాగరాజు ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.జే.వై.ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ కుమార్ బీ.జే.వై.ఎం మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ కార్యకర్తలు రమేష్, సాయి, రాకేష్, సంపత్ ,సాయి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్‌లతో భూగర్భ జలాలు పెరుగుతాయి

కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) : చెక్ డ్యాముల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగి రైతులు ఖరీఫ్, రబీ పంటలు సాగు చేసుకోవచ్చని తద్వారా సాగు విస్తీర్ణం పంట దిగివలను పెంచుకోవచ్చని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నరసింగాపురం గ్రామంలో బయన్న వాగు పై 2 కోట్ల 50 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న చెక్ డ్యాము నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం, సాగు విస్తీర్ణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడకండ్ల మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 25. బుధవారం రోజున భూపాలపల్లి పట్టణకేంద్రంలోని మంజూరు నగర్, బాంబుల గడ్డ, సుభాష్ కాలనీ, జంగేడు, కాకతీయ కాలనీ, శాంతినగర్, కాశీంపల్లి చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు హాజరై క్రీస్తు జయంతి సందర్భంగా, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభు యేసు తన జీవితాన్ని సర్వమానవుల శ్రేయస్సు కోసం అర్పించిన శాంతి దూత. ఆయన సందేశాలు ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీక. సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ ప్రభువు మార్గదర్శకత్వాన్ని పాటించాలి అని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు.అనంతరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, క్రిస్మస్ కీర్తనలు నిర్వహించబడ్డాయి. ప్రజల మధ్య ఆత్మీయతను పెంపొందించేందుకు క్రిస్మస్ వేడుకలు ఒక మంచి వేదిక అని ఎమ్మెల్యే గారు అభిప్రాయపడ్డారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్లర్లు దాట్ల శ్రీనివాస్ ఎక్స, ముంజాల రవీందర్ పట్టణం నాయకులు పిప్పాల రాజేందర్, సాంబమూర్తి మరియు మండలం నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసుకుందాం

* మండలానికి నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్
* నూతన మండలాన్ని పక్క మండలంతో పోటీ పడేల అభివృద్ధి చేస్తానని హామీ



ఇనుగుర్తి డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన అంబులెన్స్ సేవలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి దృష్టిసారించాన్నారు. మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మారుస్తానని హామీ ఇచ్చారు.అడగగానే అంబులెన్స్ ను మండలానికి అందించిన వైద్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ ను వైద్య అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మురళిదర్, ప్రోగ్రామ్ మేనేజర్ బూమా నగేందర్,జిల్లా మెనేజర్ మహేష్,మెడికల్ ఆఫీసర్ సురేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెళ్ళి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య, ప్రచార కార్యదర్శి బైరు ఆశోక్,గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి తో పాటు వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు దేవాలయానికి బియ్యం వితరణ



ఘనపూర్ ప్రజాజ్యోతి డిసెంబర్ 26 కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన రౌతు సంజీవని, నాగరాజు దంపతులు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి బియ్యం అందజేసిన సంజీవని నాగరాజు దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



ఘనపూర్ ప్రజాజ్యోతి డిసెంబర్ 25 భూపాలపల్లి మండలం, మొరంచపల్లి గ్రామంలోని విజయ బాలాజీ గార్డెన్స్ నందు జరిగిన గణపురం మండలం, గొల్లపల్లి గ్రామ వాస్తవ్యులు,గండ్ర అభిమాని గుండా అన్నపూర్ణ సుమన్ గార్ల కుమార్తె నామకరణం మరియు డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట గణపురం, తెరాస మండల ప్రెసిడెంట్ మోతే కర్ణాకర్ రెడ్డి తోట శ్రీనివాస్ మరియు ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి



టేకుమట్లడిసెంబర్25 ప్రజాజ్యోతిన్యూస్: టేకుమట్ల మండలంలో నివెలిశాల గ్రామానికి చెందినమారం శ్రీనివాస్ రజిత కూతురు శ్రీజసాయి వివాహము హరిప్రసాద్ అమ్మ గార్డెన్ లోజరుగగానూతన వధూవరులను ఆశీర్వదించిచిరు కానుక అందించిన మాజీజెడ్పిటిసి పులితిరుపతి రెడ్డి. వారి వెంటజిల్లాకాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డికృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏనుగులచ్చిరెడ్డి, చింతలపల్లిస్వామి రావు, జంగాలపల్లి సారయ్య, పోనామనేని ప్రవీణ్ రావుతదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి

ఘనపూర్ ప్రజాజ్యోతి డిసెంబర్ 25 ఘనపూర్ మండలంలోని బసవరాజ్ పల్లె గ్రామంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు దేవేందర్ తండ్రి బాబురావు ఇటీవల కాలంలో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికారి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి నాయకులు నవీన్ రావు పూర్ణచందర్ సాయి వంశి ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా అయ్యప్ప పటం పూజ



వరంగల్ సిటీ, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రిన్సిపాల్, న్యాయవాది మరియు సామాజికవేత్త శేర్ల అనిల్ కుమార్ గురు స్వామి నివాసంలో బుధవారం ఘనంగా అయ్యప్ప స్వామి పటం పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామికి రకరకాల పండ్లు, పూలతో అభిషేకాలు నిర్వహించారు. స్వామి శరణం.. అయ్యప్ప శరణం అంటూ ఆలపించిన భక్తి గీతాలతో పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. అనంతరం శేర్ల అనిల్ కుమార్ హిందూ సనాతన ధర్మం, అయ్యప్ప మాల యొక్క ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆధ్యాత్మికవేత్త బొమ్మ నాగరాజు, మిట్టపల్లి కపిల్, బజ్జూరి వీరేశం, చాపల నాగరాజు, పస్తం బిక్షపతి, శ్రీపాద మనోహర్ మరియు అధిక సంఖ్యలో అయ్యప్ప మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 25. బుధవారం రోజున భూపాలపల్లి పట్టణకేంద్రంలోని మంజూరు నగర్, బాంబుల గడ్డ, సుభాష్ కాలనీ, జంగేడు, కాకతీయ కాలనీ, శాంతినగర్, కాశీంపల్లి చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు హాజరై క్రీస్తు జయంతి సందర్భంగా, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభు యేసు తన జీవితాన్ని సర్వమానవుల శ్రేయస్సు కోసం అర్పించిన శాంతి దూత. ఆయన సందేశాలు ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీక. సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ ప్రభువు మార్గదర్శకత్వాన్ని పాటించాలి అని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు.అనంతరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, క్రిస్మస్ కీర్తనలు నిర్వహించబడ్డాయి. ప్రజల మధ్య ఆత్మీయతను పెంపొందించేందుకు క్రిస్మస్ వేడుకలు ఒక మంచి వేదిక అని ఎమ్మెల్యే గారు అభిప్రాయపడ్డారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్లర్లు దాట్ల శ్రీనివాస్ ఎక్స, ముంజాల రవీందర్ పట్టణం నాయకులు పిప్పాల రాజేందర్, సాంబమూర్తి మరియు మండలం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగాఅటల్ బీహారీవాజ్ పేయిజయంతి



టేకుమట్లడిసెంబర్25 ప్రజాజ్యోతిన్యూస్: భారతరత్న మాజీ ప్రధానిఅటల్ బిహారీ వాజ్ పేయిజయంతి ఉత్సవాలుటేకుమట్లబిజెపిపార్టీమండలఅధ్యక్షులుదేశెట్టిగోపాల్ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు.ఈసందర్భంగా గోపాల్ మాట్లాడుతూ వాజ్ పేయిదేశభక్తి నైతికవిలువలకునిలువెత్తునిదర్శనంఅని అన్నారు. దేశప్రధానిపదవినికూడావదులుకున్నగొప్పనాయకుడని హిందూజాతీయ వాదాన్నిప్రజల్లోకిబలంగాతీసుకెళ్లినమహనీయుడనివారుప్రధానిగా ఉన్నకాలంలోప్రారంభమైనప్రధాన మంత్రిగ్రామీణసడక్ యోజనతోగ్రామాలకురహదారులుస్వర్ణ చతుర్భుజితోప్రధాన నగరాలకుహైవేరోడ్లతో మౌలికసదుపాయాల కల్పనకినాంది పడిందనిపోక్రాన్అనుపరీక్షలతోభారత శక్తినిప్రపంచానికిచాటారనిఇప్పటితరంనాయకులకుకార్యకర్తలకుఆయనఆదర్శమనిఆయనఅడుగుజాడల్లోనడుస్తూప్రజాసంక్షేమందేశఅభివృద్ధిలో పార్టీఎదుగుదలలో పాలుపంచుకుంటామనిఅన్నారు.ఈకార్యక్రమంలోమండలబిజెపి ప్రధానకార్యదర్శి గుర్రపునాగరాజుగౌడ్, శక్తికేంద్రఇన్చార్జి నాంసానిరమేష్, అమిరిశెట్టిరమేష్,సమ్మయ్య సేట్, రాజేశ్వర్ రావు, బూత్అధ్యక్షులు రాజేందర్,సుదర్శన్,అశోక్,ఐలయ్య, సాంబమూర్తి, సురేష్ తదితరులుపాల్గొన్నారు.

# పేద మహిళకు కుట్టు మిషన్ అందజేత

వరంగల్ సిటీ, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారియర్స్ ఆధ్వర్యంలో లయన్ డా.ఆకారపు రాజగోపాల్ దాతృత్వంతో నగరంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ స్రవంతి కి బుధవారం ఉచిత కుట్టు మిషన్ అందజేశారు. అనంతరం లయన్ డా. రాజగోపాల్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడానికి తాము ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు. కుట్టు మిషన్ ద్వారా తన యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేసి దాతలకు ఈ సందర్భంగా స్రవంతి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ బర్పట్ల రవి, లయన్ ఎండి యాకూబ్ పాషా, లయన్ జగన్నాథం, లయన్ సిహెచ్ సత్యనారాయణ, లయన్ మినుముల రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సేవలో నిర్లక్ష్యానికి తావులేదు

**ఏ అవసరం ఉన్నా నాకు చెప్పండి**

**24 గంటల్లో ఏర్పాటు చేయిస్తా**

**నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఉస్మానియా, నీలోఫర్ లాగా మార్చడమే లక్ష్యం**

**ప్రైవేట్ ఆసుపత్రులలో లేనివిధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నదే నా ఆలోచన**

**మాతా, శిశు సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత**

**నవజాత శిశు సంరక్షణ కేంద్రానికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 30 లక్షలతో అధునాతన సౌకర్యాల ఏర్పాటు**

**కొత్త భవనంలో ఒక ఫ్లోర్ మొత్తం ప్రసవాల కోసమే**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నవజాత శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభం**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వైద్య సేవలో నిర్లక్ష్యానికి తావు లేదు.. ఏ అవసరం ఉన్నా నాకు చెప్పండి. 24 గంటల్లో ఏర్పాటు చేయిస్తా..నవజాత శిశు సంరక్షణలో భాగంగా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో అధునాతన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం అయన ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రంలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కటి 90 వేల రూపాయల విలువ చేసే 15 నైస్ నియోటెక్ వార్మర్లను, ఒక్కొక్కటి 30 వేల రూపాయల విలువ కలిగిన 10 నియో ఫోటో తెరఫీ సింగిల్ సర్ఫేస్ యూనిట్లను, రెండు లక్షల 50 వేల రూపాయల విలువ కలిగిన 10 ఆకాష్ సైరింగ్ పంపులను, నాలుగున్నర లక్షల రూపాయల విలువ కలిగిన 5 నెల్ కార్ పల్స్ ఆక్సో మీటర్లను, 5 లక్షల రూపాయల విలువ కలిగిన 2 ట్రాన్స్క్యుటేనియస్ బిలురుబినేటర్లు, 100 మిట్టర్లు,100 బూటీలు , 200 స్వదేస్ బ్లాంకెట్లు,4 బబుల్ సిపిఎపి కంప్రెసర్లు, మూడు నియోనటల్ రెస్యూటేషన్ కిట్లు, ఎన్ఐబిపి నాలుగు యూనిట్లు, 13 లీటర్ల ఆటో క్లేవ్, 4 రూమ్ టెంపరేచర్ థర్మామీటర్లు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద జనాభా కలిగిన జిల్లా నల్గొండ అని అన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రికి ప్రతిరోజు 1500 మంది అవుట్



పేషెంట్లు, వెయ్యి మందికి పైగా ఇన్ పేషెంట్లు వస్తారని, ఇక్కడ ప్రతి నెల 600 డెలివరీలు అవుతాయని చెప్పారు. 12 సంవత్సరాల క్రితం తాను ఎం ఎల్ ఏ గా ఉన్న సమయంలో నవజాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, తిరిగి మళ్ళీ ఇప్పుడు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 30 లక్షల రూపాయల విలువ కలిగిన అధునాతన పరికరాలు నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లలకు జాండీస్ రావడం, తక్కువ బరువుతో పుట్టడం, తల్లిపాలు తీసుకోలేకపోవడం, అలాగే తల్లులు పిల్లలకు వివిధ కారణాలవల్ల వెంటనే పాలు ఇవ్వలేకపోవడం వంటి వాటన్నిటిని కొత్తగా ఏర్పాటు చేసే ఈక్విప్మెంట్ ద్వారా అధిగమించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు డెలివరీలతో పాటు, చిన్నపిల్లలకి అత్యవసర వైద్య చికిత్సలు అందించడం వల్ల 60 నుండి 70 వేల రూపాయల ఖర్చు ను మిగిలించి పేదవారికి ఉపయోగపడవచ్చు అని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కొత్త భవనంలో ఒక ఫ్లోర్ మొత్తం ప్రసవాల కోసం ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని పూర్తిగా ఉస్మానియా, నీలోఫర్ లాగా అవసరమైన సౌకర్యాలన్నీ ఏర్పాటు చేస్తామని, ప్రైవేట్ హాస్పిటల్లో లేనివిధంగా ఇక్కడ ఏర్పాటు చేయాలన్నదే తమ ఆలోచనని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఢిల్లీ నుండి పల్స్ ఆక్స్ మీటర్లు తెప్పిస్తున్నామని, అలాగే అదనంగా నాలుగు వెంటిలేటర్లు తెప్పిస్తున్నామని, బేబీ కేర్ యూనిట్లో 200 వెల్వెట్ టవల్స్ తెప్పిస్తున్నట్లు తెలిపారు. మార్చ్ లోగా క్రిటికల్ కేర్ యూనిట్ పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. జిల్లాకు ఇటీవల అధునాతన 108 అంబులెన్స్ వాహనాలు వచ్చాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. వచ్చే వారం నుండి గురుకులాలను తనిఖీ చేస్తామని, విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు, ఇతర వసతులను పరిశీలించనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వివిధ రకాల ఇన్ఫెక్షన్ల వల్ల నవజాత శిశువులకు ఇబ్బందులు



కలుగుతుందని, అందువల్ల వారి ఆరోగ్య సంరక్షణలో భాగంగా నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో వివిధ రకాల సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా 20 బేబీ వార్మింగ్ మిషిన్లు, 10 ఫోటో తెరఫీ యూనిట్లు, రెండు హాస్పిటల్ గ్రేడ్ బ్రెస్ట్ పంపులు, మిల్క్ ఎక్స్ప్రెషన్స్ వంటి ఏర్పాటు చేయడం వల్ల అప్పుడే పుట్టిన పిల్లలకు ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు చాలా అవసరమని, మొదటిసారిగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఈ బ్రెస్ట్ పంపులు ఏర్పాటు చేశామని, అలాగే చిన్నపిల్లల ఐసీయూ ను 50 పడకలకు నుండి 80 కి పెంచడం జరిగిందని, అంతేకాక రోగుల సహాయకుల కోసం వెయిటింగ్ రూమ్ మంజూరు చేయడం జరిగిందని, 40 స్క్వేర్ ఫీట్ లో క్రిటికల్ కేర్ యూనిట్ను నిర్మిస్తున్నామని దీనివల్ల అంటినేటల్ చెకప్ లు, టెస్టులు నిర్వహించవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, చిన్న పిల్లల విభాగం అధిపతి డాక్టర్ వందన, ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.

## క్రిస్టియన్ గాస్పల్ చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**భువనగిరి,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** క్రిస్మస్ పండుగ సందర్భంగా భువనగిరి పట్టణం లో ని క్రిస్టియన్,గాస్పల్ చర్చ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య





అతిధిగాభువనగిరి,శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ఏసు ప్రభువు గురించి సందేశం ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఏసు చూపించిన శాంతి మార్గం లో నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిషప్ భక్త వరుసలాం ప్రభువు గురించి సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమం లో విక్రమ్ వినోద్,బట్టు ప్రేమ కుమార్,రాబ్ సన్.మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ.టౌన్ సీఐ.బర్రె జహంగీర్. బట్టు రాంచంద్రయ్య.కూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా..

**20వేల నగదు, నిత్యావసర సరుకులు, అందజేసిన జనమైత్రీ ఫౌండేషన్**

**మిర్యాలగూడ, డిసెంబర్ 25,( ప్రజాజ్యోతి ):** అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన బాధిత




దాసరి సతీష్ కుటుంబానికి బుధవారం జనమైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 వేల నగదు, నిత్యవసర వస్తువులు, వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి అగ్ని ప్రమాదం రూపంలో వచ్చిన కష్టాన్ని తెలుసుకొని సహాయం అందించేందుకు గ్రూప్లో మెసేజ్ పెట్టగానే దాతలు స్పందించి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయం చేసే విధంగా మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. సతీష్ కుటుంబానికి ప్రతి ఒక్కరూ సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లె కిషోర్, అహ్మద్, డాక్టర్ బాలాజీ నాయక్, తాజ్ బాబా, దైద శ్రీనివాస్, సందీప్ కుమార్, కిరణ్ కుమార్, డాక్టర్ నాగు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ స్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**మిర్యాలగూడ, డిసెంబర్ 25,( ప్రజాజ్యోతి ):** క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని వినోబా నగర్ లో వెంకటస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ఉచితంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా విశాఖ ఇండస్ట్రీస్ జి ఎం జి. శ్రీనివాస్ రెడ్డి హాజరై పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ కోడి రెక్క శౌరి,రాజేందర్ లు మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం కృషిచేసి అందరికీ కాకా గా పరిచయమైన నూనె వెంకటస్వామి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సహాయం చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోడి రెక్క ఇళయరాజా, కోడి రెక్క రవి, నూతన్ కుమార్, నూనె రాజారత్నం, ఇంద్ర కుమార్, కోడి రెక్క కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

**నడిగూడెం ,డిసెంబర్ 25 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలోని మందిరాలలో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు బుధవారం ఘనంగా నిర్వహించారు.



మందిరాల్లో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. నడిగూడెంలోని సిఎస్ఐ ప్రార్థన మందిరంలో జరిగిన వేడుకల్లో పాస్టర్ రెవరెండ్ కె.సుధాకర్ దాస్ ప్రసంగిస్తూ.. మానవాళి మధ్య శాంతిని, ప్రేమను,కరుణను నెలకొల్పేందుకే లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మించారన్నారని తెలిపారు.ప్రభువు దృష్టిలో అందరూ సమానులేనని తెలిపారు .క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.వేడుకల్లో పాస్టర్లు ముక్తేశ్వరరావు, జయరాజ్, కరుణాకర్, ఏసురత్నం, గాబ్రియల్ లు ప్రార్థన మందిరాలలో క్రీస్తు శాంతి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి సెక్రటరీ బూరుగడ్డ థామస్,కర్ణకర్,బాగ్యమ్మ, రత్నకుమారి,దున్న శ్యామ్,కలకొండ సృజన్,ఆనంద్, రాము లక్ష్మణ్,లక్కి,క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్

### ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే హింసకుతావులేదు

### శాంతి, ప్రేమ మాత్రమే ఉంటుంది

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన మంత్రి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.క్రిస్మస్ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు క్రిస్మస్




శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న చర్చి, సెంటేనరీ బిషప్ చర్చిలో, అలాగే క్లాక్ టవర్ వద్ద ఉన్న చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు నిర్వహించుకుంటున్న క్రిస్మస్ కు ఎంతో ప్రత్యేకత ఉందని, క్షమించే గుణం ఉన్నవారు క్రైస్తవులని, వారందరూ పేదలకు ఉచిత సహాయం చేస్తారని, ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్టమస్ అని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే హింసకుతావులేదని, శాంతి, ప్రేమ మాత్రమే ఉంటుందని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. జిల్లాలోని ప్రజలందరూ క్రిస్మస్ వేడుకలను సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ క్రిస్ట్ ప్రపంచానికి ఒక గొప్ప సందేశం ఇచ్చారని, క్రిస్మస్ సందర్భంగా అందరికి మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి క్లాక్ టవర్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను





ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చర్చి ఫాదర్ జోసెఫ్ రెడ్డి, బిషప్, తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని రూపుమాపండి

**బ్రాహ్మణీయ సంస్కృతిని పాతిపెట్టండి**

**రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఎంతవరకైనా సిద్ధం**

**జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు**

**నల్గొండ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)** అంటరానితనాన్ని రూపుమాపాలని, భారత రాజ్యాంగానికి వ్యతిరేకమైన బ్రాహ్మణీయ సంస్కృతిని పాతిపెట్టాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మనుస్మృతి దివాస్ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ కూడలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో మను స్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25 న మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో ఉన్న మహద్ అనే చిన్న పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుస్మృతి గ్రంథాన్ని బహిరంగంగా తగులబెట్టారని అన్నారు. ఆనాటి నుండి దళితులు, అంబేద్కర్ వాదులు డిసెంబర్ 25న మనుస్మృతి దివాస్ గా పాటిస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణీయ సంస్కృతికి మూలమైన మనువాదానికి వ్యతిరేకంగా అంబేద్కర్ నేతృత్వంలో మొదలైన దళిత ఉద్యమంలో ఈ ఘటనను ఒక మైలురాయని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా మార్చే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఏ పోరాటానికైనా, ఎంతవరకైనా సిద్ధమని అన్నారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి మాట్లాడుతూ మనువాదులు నిర్మించిన నిచ్చెన మెట్ల వ్యవస్థలో అట్టడుగునున్న దళిత జాతిని జంతువుల కంటే హీనంగా చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. మూతికి ముంత, ముడ్డికి చీపురు, మెడలో గంట అటువంటి హీన పరిస్థితి నుండి అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి అనేక హక్కులు, అవకాశాలు కల్పిస్తే మళ్లీ అదే వ్యవస్థలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. బ్రాహ్మణీయ వ్యవస్థను రూపుమాపడానికి వ్యతిరేకంగా పోరాడవలసిన దళిత జాతే బ్రాహ్మణీయ వ్యవస్థను పటిష్ట పరచడానికి ప్రయత్నాలు చేస్తున్న సందర్భం చాలా దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. దళితులంతా ఏకతాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా అందరూ కలిసి నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గాలి రవికిషన్, చింతమల విజయకుమార్, కోలా సాయి, కిషోర్ బొల్లు, శశాంక్, గాదరి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆశాలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం అమలు చేయాలి

### ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు 18వేల కనీస వేతనం అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.. లేదంటే ఆశాల పోరాటం ఉధృతం చేస్తాం

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18 వేలు ఫిక్సిడ్




వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని లేదంటే ఆశాలు సమ్మెకు సిద్ధమవుతారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 15 నుండి 31వతేది వరకు నిర్వహించే రాష్ట్ర బస్సు జాత నల్లగొండకు చేరుకుంది. ఈ సందర్భంగా జాతకు బతుకమ్మలు, బోనాలతో ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో డి. మహేశ్వరి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, కనీస వేతనం 18వేల రూపాయలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఆశాల ఓట్లతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ తర్వాత ఆశల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకత్వం లో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నాతాధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు.

బస్సు జాత రథసారథి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి లు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనక.. పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు, మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాలను ఎట్టి చేయించు కుంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడం లేదని మండిపడ్డారు. పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తు, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆగ్రహ వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా నిర్వహించే ఆశ వర్కర్ల బస్సు జాత డిసెంబర్ 31న హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర జరిగే ముగింపు బహిరంగ సభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల బస్సు జాతాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. నీలాదేవి, రాష్ట్ర కోశాధికారి గంగమని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. సునిత, ఎన్. పద్మ, ఏం. బాలమణి ల బృందం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి టి. వెంకటమ్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు దండంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, దయానంద్, అద్దంకి నరసింహులు, బిమగాని గణేష్, పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి ఆలయం దగ్గర బుధవారం అయ్యప్పస్వామి సామూహిక మహాపడి పూజను అంగ రంగ వైభవంగా జరిగింది. ఎల్లారెడ్డి ముదిగొండ చంద్రం గురుస్వామి నేతృత్వంలో జరిగిన మహా పడి పూజ కార్యక్రమంలో మండలంలోని స్వాములతో పాటు చుట్టూ ప్రక్కల మండలాల నుంచి సుమారు 90 మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.అయ్యప్ప స్వాములు భక్తి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.18 పడి మెట్లకు పూజలు చేశారు.ఈ మహా పడిపూజకు మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి వేడుకలు



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** సుపరిపాలనకు మారు పేరు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ అని బీజేపీ జిల్లా నాయకులు మర్రి బాపురెడ్డి అన్నారు. వాజ్ పాయ్ శత జయంతి వేడుకలు మండలంలోని వాడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారతదేశ 21వ శతాబ్దానికి రూపశిల్పి అని కొనియాడారు. ఆయన పాలన సమయంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ ఆర్థిక పురోగమనానికి వేదికగా నిలిచాయని అన్నారు. వాజ్ పాయ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తురామ్,హన్మాండ్లు ,మండల ప్రధాన కార్యదర్శి ముడుపు శ్రీనివాస్,కిషన్, వాడి గ్రామ అధ్యక్షులు నాసంపల్లి గోపాల్,నాయకులు అల్లూరి విష్ణువర్ధన్, మల్కురాజు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం భిన్న మతాల, కులాల సమూహం,ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి):** సమాజానికి శాంతి ప్రేమను ప్రబోధించిన శాంతి దూత దైవ కుమారు యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకులుగా నిలిచారని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ వేడుకల్లో కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ లో పాల్గొని మాట్లాడారు. బాన్సువాడ పట్టణంలోని సీఎస్ఐ చర్చి లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు తో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు..క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశం భిన్న మతాల, కులాల సమూహం అని అన్నారు.మన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను కూడా గౌరవించడం మానవత్వం.సమాజానికి శాంతి, ప్రేమను ప్రభోదించిన శాంతి దూత ధైవకుమారుడు యేసు క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు అని తెలియజేసారు.ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు లేకుండా శాంతి,సామరస్యాలను పాటిస్తూ సమస్త మానవాళికి సుఖ, శాంతులను అందించాలని ఏసు క్రీస్తు ప్రభువును కోరారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తేమట్టేల వితరణ

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25( ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో పాపగారి ఇందిర ,ఎల్లయ్య కుమార్తె భవాని వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకురి బ్రహ్మానందరెడ్డి పుస్తేమెట్టెలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఆడపిల్ల పెండ్లికి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే నూతన వధూవరులు కలకాలం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇందూరి నరేష్ గౌడ్, శేఖర్ గౌడ్, శివయ్యపల్లి దేవరాజ్, దేవొళ్ళ చరణ్ గౌడ్,శివ్వగారి నర్సింలు, అక్కి బాలరాజు,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**భిక్కనూర్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ జిల్లా కార్యదర్శి నడిపొల్ల రామస్వామి కలిశారు.

# మహానేత వాజ్ పేయ్

* పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన నేత అటల్ బిహారీ వాజ్ పేయ్
* నవ భారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు
* ప్రధాన మంత్రిగా, బీజేపీ కురువృద్ధుడుగా, పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత
* క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా రాజకీయాల్లోకి
* ఐరాస సభలో హిందీలో ప్రసంగించిన తొలి భారతదేశ వ్యక్తిగా గుర్తింపు
* అటల్ బీహార్ వాజ్ పేయ్ శత జయంతి సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించిన బీజేపీ నాయకులు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్య విలువలను దేశ నలు దిశల చాటిన మహానేత అటల్ బీహార్ వాజ్ పెయ్ అని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు అన్నారు.ఈ సందర్బంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు మాట్లాడుతూ,ప్రజాస్వామ్య విలువలను దేశ నలుదిశలా చాటిన మహానేత అని అన్నారు.పార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు గెలిచిన నేత అటల్ బిహారీ వాజ్ పేయ్ అని గుర్తు చేసారు .తన నాయకత్వంతో నవ భారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు ప్రధానమంత్రిగా, బీజేపీ కురువృద్దుడుగా, పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత వాజ్ పేయ్ అని గుర్తు చేశారు.క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా రాజకీయాల్లోకి రాజకీయల్లో చురుకుగా పాల్గొన్నారు అని అన్నారు.ఐరాస సభలో హిందీలో ప్రసంగించిన తొలి భారతదేశ వ్యక్తిగా గుర్తింపు పొందడని,అటల్ బీహార్ వాజ్ పేయ్ ని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీపుల్ జైన్.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి.అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మ రెడ్డి.జిల్లా కార్యదర్శి సంతోష్ రెడ్డి నాయకులు భరత్. నరేష్. రవీందర్. శ్రీనివాస్. రాజగోపాల్. సాయి. నవీన్. గోవర్ధన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయ్ భారతదేశ 21వ శతాబ్దానికి రూపశిల్పి బిజెపి



### జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి:)** వాజ్ పేయ్ భారతదేశ 21వ శతాబ్దానికి రూపశిల్పి అని కామారెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్ అన్నారు.. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో వాజ్పేయి వందోవ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహార్ వాజ్పేయి భారతదేశ 21వ శతాబ్దానికి రూపశిల్పి అని కొనియాడారు. కాంగ్రెస్ ఆధిపత్యం పతనానికి ప్రత్యామ్నాయంగా నాయకత్వం వహించడం బిజెపికి ఆయన చేసిన సహకారం పునాది అని అన్నారు. 1998లో వాజ్పేయి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు 9 ఏళ్లలో నాలుగు సార్వత్రిక ఎన్నికలతో దేశం రాజకీయ అస్థిరతను ఏదోర్కొంటుందని ఆయన అన్నారు. సుస్థిరమైన సమర్థవంతమైన ప్రభుత్వాన్ని అందించడానికి వాటిపై ఆటుపోట్లను మార్చారంటు గుర్తు చేశారు. వాజ్పేయి పాలన అనేక రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపిందని మోడీ అన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య పౌరులకు అందుబాటులోకి తీసుకురావడం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కం కమ్యూనికేషన్ల ప్రపంచంలో ఒక పెద్ద ఎత్తుకు భారతదేశం పొడువు వెడల్పులకు స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ప్రారంభించడం ఉదాహరణలు అని అన్నారు. వాజ్పేయి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సాంఘిక సంక్షేమ పథకాలైన సర్వ శిక్ష అభియాన్ తో పాటు ఆధునిక విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడాన్ని వాజ్పేయి చలవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు ఆకుల భరత్ కుమార్ బిజెపి నాయకులు నీలం చిన్న రాజులు లక్ష్మిరెడ్డి నరేందర్ రెడ్డి అంజల్ రెడ్డి నరేందర్ మోటూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.మాజీ ప్రధాని, భారత రత్న పూజ్యనీయ శ్రీ ఆటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత చరిత్ర పై ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారతదేశ 21వ శతాబ్దానికి రూపశిల్పి అని కొనియాడారు. ఆయన పాలన సమయంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ ఆర్థిక పురోగమనానికి వేదికగా నిలిచాయని అన్నారు. కాంగ్రెస్ ఆధిపత్య కథనానికి ప్రత్యామ్నాయంగా నాయకత్వం వహించడం, బిజెపికి ఆయన చేసిన సహకారం పునాది అని అన్నారు. 1998లో, వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, తొమ్మిదేళ్లలో నాలుగు సార్వత్రిక ఎన్నికలతో దేశం రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటోందని ఆయన అన్నారు. సుస్థిరమైన మరియు సమర్థవంతమైన ప్రభుత్వాన్ని అందించడానికి వాజ్‌పేయి ఆటుపోట్లను మార్చారబు గుర్తు చేశారు. వాజ్‌పేయి పాలన అనేక రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపిందని మోడీ అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య పౌరులకు అందుబాటులోకి తీసుకురావడం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టెలికాం మరియు కమ్యూనికేషన్ల ప్రపంచంలో ఒక పెద్ద ఎత్తుకు మరియు భారతదేశం యొక్క పొడవు మరియు వెడల్పులను కలుపుతూ స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ప్రారంభించడం వంటి ఉదాహరణలు అని అన్నారు. వాజ్‌పేయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంఘిక సంక్షేమ పథకాలైన సర్వశిక్షా అభియాన్‌తో పాటు ఆధునిక విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడాన్ని ఆయన అన్నారు.

## చలో ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలి

* టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చ కినాల అనిల్ కుమార్

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి),** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని చలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చాకినల అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం కామారెడ్డిలో ఆయన మాట్లాడారు. కేజీబీవీ స్కూల్ కాంప్లెక్స్ లో స్థాయిలో పనిచేస్తున్న సిఆర్పిలు మండల స్థాయిలో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు డేటా ఏంటి ఆపరేటర్లు జిల్లా స్థాయిలో పనిచేస్తున్న ఏపీవోలు సిస్టం అనలిస్టులు టెక్నికల్ పర్సన్స్ ఆపరేటర్స్ డిఎల్ఎంటిలు మెసెంజర్ అర్బన్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టిలు బోధన బోధ నేతర సిబ్బంది కుక్స్ అసిస్టెంట్ కుక్స్ అటెండర్ వాచ్మెన్ల ను ఎన్నికల ముందు పర్మనెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత పదిహేను రోజులుగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అందుకు నిరసనగా చలో ఇందిరా పార్క్ వద్ద టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కేజీబీవీలు జిల్లా మండల స్థాయి లో పనిచేస్తున్న సిఆర్పిలు డేటా ఏంటి ఆపరేటర్స్ ఎమ్మెస్ కోఆర్డినేటర్లు ఏపీవోలు సిస్టమ్ అనా లిస్టులు టెక్నికల్ పర్సనల్ బుక్స్ అసిస్టెంట్ కుక్స్ అటెండర్ వాచ్మెన్లు తరలి రావాలని పిలుపునిచ్చారు.సమగ్ర శిక్ష మరియు కేజీబీవీ కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులర్ చేయాలనే డిమాండ్ తో టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

# ముగిసిన మల్లన్న ఉత్సవాలు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి పట్టణంలోని దేవులపల్లి లో స్వామి (మల్లన్న) కళ్యాణోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు చక్కెర తీర్థం, జాతర జనాలతో కిక్కిరిసిపోయింది. వీడిసి అధ్యక్షుడు గూడెల్లి గంగారం మాట్లాడుతూ..దేవునిపల్లి మల్లన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా ఐదు రోజుల పాటు నిర్వహించిన జాతర ఆదాయం లెక్కింపు బుధవారం రోజు చేయడం జరిగిందని తెలిపారు. అగ్నిగుండాలు, ఒడి బియ్యం, కళ్యాణ కట్నాలు, హుండీ, వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయం రూ.80,682/- సమకూరిందన్నారు. అనంతరం మధ్యాహ్నం సుమారు 3,000 మంది భక్తులకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు బీజేపి సీనియర్ రాష్ట్ర నాయకులు డా.పైడి ఎల్లారెడ్డి, కుంటా లక్ష్మిరెడ్డి, బండారి నరేందర్ రెడ్డి, విపుల్ జైన్, మనోహర్ రెడ్డి, రాజు పాటిల్, నంది వేణు, కాసర్ల రవీందర్, దోమకొండ ఎస్సై ఆంజనేయులు, కౌన్సిలర్ పోలీసు కృష్ణాజీ రావులు దర్శించుకున్నారు. కాకతీయుల కాలం నుండి ఆలయంలో నిరంతరాయంగా మల్లికార్జున స్వామి పూజలందుకోవడం గొప్ప విషయమని వారు కొనియాడారు. చివరగా మల్లికార్జున స్వామి మేడాలమ్మ, గొల్ల కేతమ్మల నాగవెల్లి కార్యక్రమాన్ని ఒగ్గు కళాకారులు పట్నాలు వేసి మల్లన్న కళ్యాణోత్సవాలను ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి ఉపాధ్యక్షులు వంగ రాహుల్, నిట్టు లింగారావు, ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్, కోశాధికారి నాగల్ల స్వామి దోని, విడిసి కార్యవర్గం మీసాల నవీన్, చాకలి రమేష్, బోడ్డోల్ల రాజేందర్, పెద్దోళ్ల శశిధర్ రావు, మీసాల శ్రీను, మోత్కూరు నరేష్, గొల్ల సాయిరాం యాదవ్, అవుసుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయికి ఘన నివాళులు

**భిక్కనూర్ డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)** మాజీ ప్రధాని భారతరత్న రత్న గ్రహీత శ్రీ అటల్ బీహార్ వాజ్పేయి కి 100వ జయంతి సందర్భంగా బుధవారం రామేశ్వర్ పల్లి బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిగారి రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జయపాల్ రెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కడారి రాకేష్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా పరిపాలనలో ప్రజలందరికీ ఒకే న్యాయం

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)** ప్రజా పరిపాలనలో ప్రజలందరికీ ఒకే న్యాయం ఉంటుందని, అందులో భాగంగానే సినీ హీరో అల్లు అర్జున్ పై కేసు నమోదు అయిందని ప్రతిపక్షాలు గమనించాలని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ప్రతిపక్షాలకు డబ్బున్న సంపన్నులే ముఖ్యమా, ప్రజల సమస్యలతో సంబంధం లేదా అని ప్రశ్నించారు. పేద తల్లి చనిపోయి, కుమారుడు ఆసుపత్రిలో మృత్యువు తో పోరాడుతుంటే, మానవత్వం చూపించవలసిన ప్రతిపక్షాలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న సంపన్నుల పక్షాన కొట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని, ఇకనైనా ప్రతిపక్షాలు పేద ప్రజలపై అనవసరపు రాజకీయాలు చేయడం మానుకోవాలని, ప్రజా పాలనలో చట్టం తన పని తాను చేసుకుంటుందని, చట్టానికి ధనిక పేద వ్యత్యాసాలు ఉండవని, సినీ తారలు మానవత్వంతో ఉండాలని, ప్రజానీకం లేనిది సమాజంలో ఏదీ లేదని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా సబ్బండవర్ణాలకు ఒకే న్యాయాన్ని కల్పించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, అది రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని పేర్కొన్నారు.

## మాజీ సర్పంచి నర్సయ్యను పరామర్శించిన యువ నాయకులు ఇలియాస్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా దోమకొండ మాజీ సర్పంచ్, మాజీ సిడిసి చైర్మన్ ఐరన్ ఈ నర్సయ్యను బుధవారం జైరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గపు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, యువ నాయకులు మహమ్మద్ ఇలియాస్ పరామర్శించారు. నరసయ్య కూతురు శివాని హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల, ఆయనతోపాటు పలువురు నాయకులు వచ్చి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును వారు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాత రాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రా బోయిన స్వామి, సుతారి రమేష్, ఏఎం సి డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, నాయకులు ఆశ బోయిన శ్రీనివాసు, ముత్తాగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధారెడ్డి, కొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ శిక్షలపై అవగాహన



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25( ప్రజాజ్యోతి):** మైనర్లు డ్రైవింగ్ చేస్తే శిక్షలు పడతాయని కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ ను ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ తో నిర్వహించారు. ఇందులో భాగంగా మైనర్లు మోటార్ సైకిల్ నడిపిస్తూ పట్టుబడిన మైనర్ల కుటుంబ సభ్యులను, మైనర్ల తో కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపకుండా ఉండేలా చూడాలని కుటుంబ సభ్యుల్ని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారికి చట్ట ప్రకారం పడే శిక్షలపై అవగాహన కల్పించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కామారెడ్డి డిసెంబర్ 25** ఘనంగా క్రిస్మస్ వేడుకలు జిల్లా వ్యాప్తంగా జరిగాయి, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి విద్యుత్ అలంకరణతో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని సియస్ ఐ చర్చ్, రామారెడ్డి రోడ్ లోని ఫిలాదేల్పియాచర్చ్, కల్వరి మందిరం, హోసన్నా మందిరం, హోసన్నా సన్నిధి చర్చ్ లలో బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆయా చర్చలలో మహిళలు పురుషులతో పాటు పిల్లలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఈ సందర్బంగా చర్చి పాస్టర్లు ఫాదర్స్ పాటలతో సందేశాలతో చర్చిలన్నీ క్రిక్కిరిసి పోయాయి. చర్చిలలో భారీ సంఖ్యలో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చర్చిలో జోసేఫ్ కిషోర్, సెక్రటరీ ఎ.అమోస్,ఎ.దయాకర్,ఎ ఆనంద్,ఏసురత్నం, కల్వరీ మందిరంలో సామ్యూల్ పాస్టర్, పాస్టర్ సైమన్.టీ.డానియల్ యిర్మీయా,ఇజ్రాయల్,విజ్రా,ఫిలాదేల్పియా చర్చి లో పాస్టర్ కె.జాషువా తోపాటు హోసన్నా మందిరంలో శ్రీనివాస్, పాయాల్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు.. చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా పండుగను పురస్కరించుకొని మంగళవారం రాత్రి నుండే అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చర్చిలలో క్రైస్తవులంతా భక్తిశ్రద్ధలతో ఉదయాన్నే ప్రార్థన మందిరాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసారు.ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. ఆయా ప్రార్థన మందిరాల్లో కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అక్రిడిటేషన్ మరో మూడు నెలలు పొడిగింపు

* జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)** అక్రిడిటేషన్ మరో మూడు నెలలు కాలపరిమితి పొడిగించినట్లు కామారెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్ శనివారం తెలిపారు. రాష్ట్ర ప్రత్యేక కమిషనర్ ఆదేశాలు మేరకు ఉత్తర్వులు అందయాన్నారు.అక్రిడిటేషన్ మరో మూడు నెలలు అనగా 31-3-2025 వరకు ప్రత్యేక కమీషనర్ పొడిగించినట్లు తెలిపారు.



# రాయితీపై మొక్కజొన్న విత్తనాలు

**జగదేవపూర్,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి)** జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంచటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పత్తి సాగు చేసిన కొంతమంది రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని అన్నారు. జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో భాగంగా రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ట్రేడర్స్, జగదేవ్పూర్ నందు నాన్ సబ్సిడీ డబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు పొందగలరని తెలియజేశారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ప్రజా జ్యోతి, దుబ్బాక దుబ్బాక మున్సిపల్ ఒకటో వార్డ్ బీసీ కాలనీ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో ప్రజా సేవకుడు నిమ్మ యాదయ్య పాల్గొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేసి క్యాలెండర్ ఆవిష్కరణ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు క్రైస్తవ సోదర సోదరీమణులకు నిమ్మ యాదయ్య క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఒక ఊరు ఒక వార్డు బాగుండాలంటే గుడి బడి అనేది బాగుండాలంటూ చెప్తూ అందరిలో కలిసి ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చర్చ్ ఫ్లాస్టర్ నారం ప్రభు ఎద్దు రాజు బెల్లె అశోక్ బెల్లె మల్లేశం పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకలు కోహెడలో ఘనంగా నిర్వహణ

-మానవాళిని రక్షించడానికి యేసు క్రీస్తు మానవుడిగా జన్మించాడు.
-నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు
-పాస్టర్ మత్తయి



**కోహెడ డిసెంబర్.25(ప్రజా జ్యోతి)** మానవాళి రక్షణ కోసం యేసు క్రీస్తు మానవునిగా ఈ లోకంలో జన్మించాడని పాస్టర్ మత్తయి అన్నారు. క్రిస్మస్ వేడుకలు బుధవారం కోహెడ మండల కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఘనంగా జరిగాయి. చిన్నారుల నాట్యం, ఆత్మీయ గీతాలు, క్రిస్మస్ కేక్ కటింగ్ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వారు లోక రక్షకుడు జన్మించాడని నినాదాలు చేస్తూ క్రిస్మస్ సందేశాన్ని ప్రచారం చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.వేడుకల్లో ప్రసంగించిన పాస్టర్ మత్తయి, యేసు చూపించిన ప్రేమ, కరుణను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అనుసరించాలని సూచించారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే యేసు బోధనను పాటించడం ద్వారా సహోదర భావం పెంపొందుతుందని, సామాజిక సమతా వాతావరణం ఏర్పడుతుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇసాక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వేల్పుల జాన్, సంఘ సభ్యులు గౌతమ్, దయాకర్, వరుణ్, కృపాకర్, కర్ణాకర్, సామ్యూల్, స్టీవెన్, మున్నా, ప్రేమ్, మోజెస్, అరుణ్, ప్రణయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. విశ్వాసులు, చిన్నారులు, సంఘ పెద్దలు క్రిస్మస్ వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం మండల కేంద్రంలో క్రీస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది. క్రీస్మస్ పర్వదినం సందర్భంగా మాజీమంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ పట్టణ అద్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు హన్మంత రావు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఖాజా మీయ మొయిజ్ ఇనాయత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముప్పిరెడ్డిపల్లి-కల్లకల్ రహదారి గుంతల మయం



* ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం తో పలు ప్రమాదాలు
* మెదక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. జిల్లా మొత్తంలో నా మెదక్ లో నేనా?
* పారిశ్రామిక ప్రాంతం కావడంతో రాత్రివేళలో తరచు ప్రమాదాల గురవుతున్న ప్రజలు

**మనోహరాబాద్, డిసెంబర్ 25 ( ప్రజాజ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పారిశ్రామిక ప్రాంతంలో రహదారి గుంతల మయంగా మారి నెలలు గడుస్తున్న అధికారులు తొంగి చూడడం లేదంటూ పలువురు ప్రయాణికులు పాదాచారులు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే కళ్ళకు ముప్పిరెడ్డిపల్లి నుంచి కాలాకల్ వెళ్ళు రహదారి గుంతల మయం కావడంతో పలు ప్రమాదాలకు గురవుతున్నామని రాత్రి వేళల్లో వెల్లలేక ఇబ్బందులకు పాలవుతున్నామని పలువురు ప్రయాణికులు పరిశ్రమ నుంచి ఇళ్లల్లోకి వెళ్లే కార్మికులు వాపోతున్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ లో పర్యటించిన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గ్రామీణ సడక్ యోజన పేరుతో గ్రామాలకు మండలాలకు రోడ్ల ఏర్పాటు కోసం శంకుస్థాపన ప్రారంభించారు. ప్రారంభించిన నిధులతో మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి నుంచి కళాకారు వెళ్ళు రహదారి కి ఆర్ అండ్ బి అధికారులు నిధులు మంజూరు చేసి. రోడ్లు ఏర్పాటు చేస్తారా అని పలువురు సందేహ పడుతున్నారు.ఇప్పటికైనా నిత్యం రద్దీగా ఉండే పారిశ్రామిక ప్రాంతం నుంచి ముప్పిరెడ్డిపల్లి కలకల్ వెళ్ళు రహదారి బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ మెమోరియల్ క్రికెట్ పోటీలకు క్రీడాకారులకు ఆహ్వానం

* కంబాలపల్లి హన్మన్న పటేల్



**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** కంబాలపల్లి హన్మన్న పటేల్ క్రికెట్ టోర్నమెంట్ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ వేదిక ఝరాసంగం విలేజ్ & మండల్, జిల్లా సంగారెడ్డి జహీరాబాద్ టౌన్ గ్రామ స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు ఈ టోర్నమెంట్ కి స్పాన్సర్ గా విజయ్ కుమార్ పటేల్ కమలపల్లి విజయ్ పటేల్ ఈశ్వర్ పటేల్ నియమించారు. టోర్నమెంట్ ప్రవేశ రుసుము 2100 /- డ్రా తేదీ 28 డిసెంబర్ ప్రారంభం 29 డిసెంబర్ 2024 నుండి అవుతుంది ప్రత్యక్ష స్కోర్ విజేత బహు మతి 50,000/- ట్రోఫీతో పాటు ( నియమాలు & నియంత్రణ ) అన్ని క్రీడా కారులను యూనిఫారమ్ తప్పనిసరి ఉండాలి. ఎంపైర్ డెసిషన్ అనేది ఫైనల్ డెసిషన్. ప్రతి మ్యాచ్ 8 ఓవర్లు . ఫైనల్ మ్యాచ్ 10 ఓవర్లు ఉంటుంది 2. ఓవర్ సర్కిల్. ఆధార్ కార్డ్ కంపల్సరీ. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ & మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కప్. ప్రతి జట్టు ఒకే మండల్ నుండి 2 మంది ఆటగాళ్లను తీసుకోవాలి. మునిసిపాలిటీ బృందం అనుమతించబడదు నిర్వహణ ఎంఏ. సద్దాం, ఎంఓ.మతీన్, మహబూబ్ జానీ, షేక్ సజావుద్దీన్ రన్నర్ బహుమతి 26,000/- ట్రోఫీతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 2000/- ట్రోఫీతో పాటు ఆర్గనైజర్ జావీద్ ఇస్మాయిల్ టోర్నమెంట్ కు సంబంధించిన వివరాల కోసం ఈ నెంబర్లను. (6302394445) & (9949914395) సంప్రదించగలరు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ జట్టు క్రికెట్ టీం పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# గజ్వేల్ అయ్యప్ప దేవాలయంలో ఘనంగా తులసి దివస్ వేడుకలు



**గజ్వేల్ డిసెంబర్ 25(ప్రజాజ్యోతి )** తులసి దివస్ పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం శ్రీ అయ్యప్ప దేవాలయంలోని తులసి వనంలో తులసి మొక్కలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి,వాసవి ఉపాసకుడు వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ తులసి మొక్క ను పూజిస్తే మహా పుణ్యం లభిస్తుందని, అయ్యప్ప దేవాలయంలో తులసివనం ఏర్పాటుచేసి నిత్యం పూజలు నిర్వహించడం అభినందనీయమని తులసి దివస్ సందర్భంగా తులసి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న తులసి దివస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా శ్రీ అయ్యప్ప దేవాలయంలో తులసి దివస్ వేడుకలు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని తులసి మొక్కకు ప్రతిరోజు పూజలు నిర్వహించి ధన్యులు కావాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు, నాయకులు ఏంబరి రామచంద్రం, రవీందర్, ఆర్కే శ్రీనివాస్, గంగిశెట్టి వెంకటేశం ఉమేష్ కైలాస ప్రశాంత్, సంతోష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మనుస్మృతిని దగ్ధం చేద్దాంసమానత్వాన్ని చాటుదాం



* మనుదర్మం అమలు కాదు.రాజ్యాంగం అమలు చేయాలి
* డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

**రాయపోల్ డిసెంబర్ 25 ప్రజాజ్యోతి** మనుధర్మశాస్త్రం ముసుగులో రాజ్యాంగంపై విషప్రచారాన్ని తరమికొట్టాలని 98వ మనుస్మృతి దహన దినోత్సవంలో బాగంగా బుధవారం అనంతరావుపల్లిలో మనుస్మృతి దగ్దం చేసిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామాయణంలో శంబుకుడు శూద్రులకు చదువు నేర్పుతున్నడని బ్రహ్మణులు ఫిర్యాదు చేస్తే రాముడు శంబుకుని తలనరికాడన్నారు. విలు విద్యలో అర్జునుడిని మించి పోయినందుకు గురువు కాని గురువు ద్రోణాచార్యుడు ఏకలవ్వుని బొటన వేలును గురిదక్షిణగా తీసుకున్నడన్నారు. ప్రతిభ ఉంటే మనువాదులకే ఉండాలి తప్పా శూద్ర_అతిశూద్ర బహుజన సమాజానికి మనుధర్మ శాస్త్రం ప్రకారం ఉండకూడదన్నారు.బారతదేశంలో తరతరాలుగా మానవహక్కులను మనుధర్మ శాస్త్రం హరించిందన్నారు.ఈ శాస్త్రం ప్రకారం కుక్కలకు,పశువులకు మంచినీరు తాగడానికి ప్రవేశం ఉన్నదికాని సాటి మనిషికి లేని విధంగా మనుధర్మం శాస్త్రం చేసిందన్నారు.ఇటువంటి మనుధర్మశాస్త్రన్ని బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు 1927 డిసెంబర్ 25న మనుధర్మాన్ని దగ్ధం చేసి మనువాదుల నుండి మహజనులకు విముక్తి కలిగించాడన్నారు.రాజ్యాంగం ప్రకారం కేంద్రమంత్రులైనవారు రాజ్యాంగం మిద ప్రమాణం చేసి ప్రజలందరికి స మానంగా చూస్తమని బాసచేసిన మంత్రులే ముఢనమ్మాకాలను పాటిస్తూ మనువాదాన్ని అచరిస్తున్నరన్నారు.విటిని నీలదియాల్సిన బహుజన నాయకులు సైతం వారికి వంత పాడుతూ మన కంట్లొ మనమే పొడుచుకొకుండా శత్రువుపై యుద్దంచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత యువనాయకులు కొప్పురవి,దాసరి రజినికాంత్ ,గొల్ల మల్లయ్య, దార రాజు,గద్ద స్వామి,దాసరి కొటయ్య,గద్ద భూమవ్వ, పైడి లక్ష్మినర్సు,దార నాగరాజు,పెర్క కరుణాకర్ ,గద్దరాజు, సిద్దం కనుకరాజు,దార నాని,తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి చర్చిలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ప్రజా జ్యోతి అక్బర్ పేట- భూంపల్లి:** ప్రేమ,కరుణ ద్వారా మానవాలిలో ఆనందం నింపిన ఏసు క్రీస్తు జీవితం అందరికి ఆదర్శప్రాయం అని ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.అక్బరుపేట-భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి చర్చి లో క్రిస్మస్ వేడుకల్లో బక్కి వెంకటయ్య పాల్గొన్నారు.ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ చైర్మన్ బక్కి వెంకటయ్య క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొండపాక మండలం కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జంజిరపు దుర్గయ్య కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ పరమర్శించారు. ఎల్లయ్య అకాల మరణం చాలా బాధాకరమన్నారు. విజయ్ కుమార్ తో పాటు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డిలు దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము బాను చందు, నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బీహారి చిత్రం వేసిన రామకోటి రామరాజు

* దేశం కోసం, ధర్మం కోసం జీవించిన మహావ్యక్తి వాజపేయ్




**రాయపోల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి** భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి (100)వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద చిత్రంచి ఘన నివాళి అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం తప్ప తన కోసం అయన ఒక్క రోజు కూడ జీవించాలి అనుకోలేదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో ఉన్నందుకు గర్వ పడుతునన్నాడు. ఈ రోజు ఆయన మన మధ్య లేకపోయినా భారతదేశం ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో ఎప్పుడు ఉంటారన్నారు.

# పాఠశాల వాహనాలకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు

**ప్రజా జ్యోతి, అక్బర్ పేట- భూంపల్లి** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని అక్బరుపేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోల్కొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అగుల్ల రవికి సంబంధించిన ఒక టాటా ఏసీ తో పాటు కారుకి గుర్తు తెలియని దుండగులు మంగళవారం అర్ధరాత్రి నిప్పంటించడంతో వాహనాలు పూర్తిగా దగ్ధం కావడం జరిగిందన్నారు. అర్ధరాత్రి మంటలు ఎగసిపడడంతో వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోయారు.

# ఎమ్మెల్యే కె.మాణిక్ రావుకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన

* ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** క్రిస్మస్ పర్వదిన సందర్భంగా సెంట్రల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థన అనంతరం శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు కి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్, యువ నాయకులు అశోక్ రెడ్డి, రాజ రమేష్ దీపక్, శశి, నాగన్న, సందీప్, జలీల్, అలి, నరేష్ రెడ్డి, సందీప్ నిఖిల్, నియోజకవర్గ బంజారా నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి ఎంపీటీసీ ప్రేమ్ సింగ్, మోహన్ రాథోడ్, బానోత్ భీమ్రు రాథోడ్ భిమ్ రావ్, విజయ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో జరిగిన పలు వివాహాలలో...

* శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చెర్మన్ శివకుమార్



**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** బుదవారం నియోజకవర్గంలోని (పి వి అర్ మంకల్ బంకెట్ హాల్, పద్మశాలి భవన్) పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్, యువ నాయకులు అశోక్ రెడ్డి, అలి, నరేష్ రెడ్డి, సందీప్ నిఖిల్, నియోజకవర్గ బంజారా నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి ఎంపీటీసీ ప్రేమ్ సింగ్, మోహన్ రాథోడ్, బానోత్ భీమ్రు, రాథోడ్ భిమ్ రావ్, విజయ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ ఝురాసంగం మండల్ పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో గొల్ల కురుమ యాదవుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో మల్లి కార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధనసిరి ఆశ్రమ పీఠాధిపతి పాల్గొని స్వామివారి విశిష్టతను వివరించారు. కళాకారుల అట పాట కనువిందు చేసింది. గ్రామంలో చిన్న పెద్ద మహిళలు స్వామివారి దర్శించి తమ కోరికలను తలచుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పండరినాథ్, శంకర్, నర్సింలు, సిధన్న, గైబన్న, సిద్దన్న, రామ్ చందర్, సంగన్న, వెంకటి, శివ కుమార్, రవీందర్, తదితరులు వున్నారు.

# నిరుపేదలకు చీరలు పంపిణీ

* తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ఝురాసంఘం మండలం కుప్ప నగర్ గ్రామంలో తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయ్ కోటి నరసింహులు హాజరై మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేదలైన మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. తనకు తోచిన విదంగా ఇతరులకు పంచిపెట్టడం లో చాలా తృప్తి ఉంటుందని అన్నారు. ఇలాంటి వాలకు దేవుని ఆశీర్వాదములు ఉంటా యని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే పండుగ క్రిస్మస్

## -ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):
పరిగి నియోజకవర్గంలో క్రైస్తవులు క్రిస్మస్ పండుగ ను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిగిలోని మెథడిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో డిసిసి అధ్యక్షులు పరిగి



ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. చర్చిలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. అందరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

# ఘనంగా క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు

మోమిన్ పెట్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి
మండల వ్యాప్తంగా క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు ఆరాధనలతో వేడుకలు ప్రారంభమయ్యాయి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలో ని మోమిన్ పెట్ మేక వనం పల్లి బూరుగుపల్లి టేకులపల్లి ఏన్క తల గోవిందాపూర్ వెల్చల్ మోరంగపల్లిఅమ్రాధి కలాన్ అమ్రది ఖుర్ద్ కొలుకుంద





దుర్గం చెరువు ఎంకేపల్లి మేకవనంపల్లి గ్రామాలలో అంగరంగ వైభవంగా ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి మండలం లోని టేకులపల్లి సిఎస్ఐ చర్చ్ లో సి ఎస్ ఐ సంఘం అంబేద్కర్ యూత్ సంఘం వారు కలిసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలలో దేవుని పాటలు వాయిద్యాలతో ఘనంగా జరుపుకున్నారు దైవ సేవకులు వాక్యాలను ప్రజలకు బోధించారు బైబిల్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని క్రీస్తు మార్గం లో నడవాలని భక్తులకు చూచించారు ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సంఘం భక్తులు అంబేద్కర్ యూత్ సంఘం యూత్ ప్రెసిడెంట్ కట్ట ప్రసాద్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):
పరిగి మండలం రాఘవపూర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుకున్నారు. గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొని కేక్ కట్



చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు, స్థానికులు, మానవతా విలువలను చాటే క్రిస్మస్ పండుగ అందరు జరుపుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పరిగి మండల పార్టీ అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, డైరెక్టర్ హనుమంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత- ఎమ్మెల్యే టిఆర్ఆర్

**దోమ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** దోమ మండలం ఐనాపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన కీ.శే. జె.లక్ష్మారెడ్డి స్మారక రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడోత్సవాలకు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టిఆర్ఆర్ మాట్లాడుతూ...కీ.శే జె.లక్ష్మారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత





ఇస్తుందని,యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల శారీరక దారుఢ్యం, ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడతాయన్నారు. క్రీడాకారులకు అన్నదానం ఏర్పాటుచేసి క్రీడాకారులను ప్రోత్సహించిన పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్ అభినందనలు తెలిపారు..క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాలీబాల్ ఆడుతూ క్రీడకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రణాళిక ప్రకారం ఐనాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, అయినా పూర్ మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్,దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్,సీనియర్ నాయకులు జాఫర్, రాఘవేందర్,మొగులయ్య, రవికుమార్ గౌడ్,ఎర్ర రాములు,నల్ల రాజు,ఆనందం, బోయిని రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఏసు చూపిన మార్గంలో నడుచుకోవాలి

## తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

యాలాల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి
వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం బెన్నూరు గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఏసు పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు చెప్పిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు ప్రేమ కరుణ దయ జాలి చూపే మహోన్నతమైన వ్యక్తి అని ఏసుప్రభు ను కొనియాడారు ఈ సందర్భంగా బెన్నూరు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించడం చేసుకోవడానికి సహకరించాలని పాస్టర్ విజ్ఞప్తి చేయడంతో అందుకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే అధికారులకు ఆదేశించి వెంటనే పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యతను ఇస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పెద్దముల్ మాజీ జెడ్పిటిసి దారాసింగ్ తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి యాలాల పి ఎస్ ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యాలాల మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం రాజు ఉప్పరి మొగలప్ప కాసింకాంగ్రెస్ పార్టీ నాయకులు యాలాల్ బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప గురు రాజ్ జోషి వికాస్ జోషి



హనుమంతు ముదిరాజ్ యాలాల మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యల భీమప్ప మాజీ కోఆప్షన్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మానవాళిని మంచి మార్గంలో నడిపించడం కోసమే ఏసుక్రీస్తు ప్రభువు జన్మించాడు

## -శాంతియుతంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని
## -చర్చిలో అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తా
## -తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:-
మానవాళిని మంచి మార్గంలో నడిపించడం కోసమే ఏసుక్రీస్తు ప్రభు ఈ లోకంలో జన్మించాడని తండ్రి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పేర్కొన్నారు.
నేటి యువత శాంతియుత మార్గాన్ని అనుసరించడం కోసం యేసు క్రీస్తు ప్రభువు సూచన క్రియలను పాటించాలన్నారు. బుధవారం రోజు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తాండూర్ మండలం అంతారం మెథడిస్ట్ చర్చిలో పాస్టర్ భాస్కర్, మార్వాడి బజార్ లోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో డిఎస్ కోట్రిక జనార్దన్ ల సమక్షంలో ఏర్పాటుచేసిన ప్రార్థన కూటమి సభకు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి క్రైస్తవులకు ఏసుక్రీస్తు జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చర్చిల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు ఈ లోకంలోని ప్రజలను శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలనే దేవుని అజ్ఞాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల కు



చెందిన పండుగల వలెనే క్రిస్మస్ వేడుకలు జరుపుకొనుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ చైర్మన్ రోనాల్డ్ కిరణ్,, తాండూరు పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు,క్రైస్తవ సంఘ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# దుర్గం చెరువులో ఘనంగా క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు

మోమిన్ పేట్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)
మోమిన్ పేట్ మండల పరిధిలో దుర్గం చెరువు గ్రామంలో యేసు




క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు ఆరాధనలతో వేడుకలు ప్రారంభమయ్యాయి క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని మండలంలో ని దుర్గం చెరువు గ్రామం ఫిలాడెల్ఫియా ప్రార్థన మందిరం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో దేవుని పాటలు సంతోష్ గీతాలు వాయిద్యాలతో దేవుని యొక్క వర్తమానాలు తెలియపరచిన వికారాబాద్ దైవ సేవకులు పీటర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి నుండి ముఖ్య అతిథిగా వచ్చిన దైవ సేవకుడు బ్రదర్ కుమారు అన్న దుర్గం చెరువు గ్రామంలో ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తులను ఏసుక్రీస్తు యొక్క ఆయన పుట్టుక గురించి వాక్యం ద్వారా బోధించడం జరిగింది చిన్నపిల్లలు



సంతోషం క్రిస్టమస్ తాత డాన్సులు చేయడం జరిగిందని దేవుని మహిమ పరుస్తూ కార్యాన్ని కొనసాగించడం జరిగింది ఫిల దేలియా ప్రార్థన సంఘానికి దేవుని పేరేపైన నిమిత్తము దుర్గం చెరువు వెంకటేష్ గౌడ్ సంఘానికి కేకు మిక్సరు అరటిపళ్ళు దేవుని పేరేపన బట్టి ఇప్పించడం జరిగింది కార్యక్రమంలో సంఘం పెద్దలు భీమయ్య కృష్ణ మొగులయ్య తిమోతి సుందర్ రాజు సుధాకర్ దైవ సేవకులు వికారాబాద్ పీటర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి నుంచి బ్రదర్ కుమార్ అన్నకు దుర్గం చెరువు సంఘస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# మియాపూర్ కల్వరి టెంపుల్ కు పోటెత్తిన భక్తులు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో ఈ కల్వరి టెంపుల్ నిర్మించబడింది.ప్రతి ఏటా డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కల్వరి టెంపుల్ ను విద్యుత్ దీపాలతో కళ్ళు జి గుళ్ళు మని కాంతితో కల్వరి టెంపుల్ ని ముస్తాబు చేస్తారు.



1995లో, దేవుడు భారతదేశంలోని హైదరాబాద్‌లోని సతీష్ కుమార్ అనే యువ నాయకుడితో మాట్లాడటం ప్రారంభించాడు,అతనికి చాలా పెద్ద చర్చి ఉంటుందని చెప్పాడు, కానీ తరువాతి 10 సంవత్సరాల వరకు ఏదీ కార్యరూపం దాల్చలేదు.2005లో, అతను 25 మంది సభ్యులతో ప్రారంభించి కల్వరి దేవాలయాన్ని నాటాడు.ఇప్పుడు, 2015లో, అతను 130,000 కంటే ఎక్కువ మంది సభ్యులను కలిగి ఉన్నాడు, గత మూడేళ్లలోనే 60,000 మందిని జోడించారు.బహుశా మరింత విశేషమేమిటంటే, ఈ సమాజాన్ని కలిగి ఉన్న భారీ భవనం – 18,000 మంది కూర్చునే విధంగా, అదనపు ఓవర్‌ఫ్లో సౌకర్యాలతో – కేవలం 52 రోజులలో నిర్మించబడింది, దారిలో ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నప్పటికీ.భవనం కూడా కేంద్రీయంగా ఎయిర్ కండిషన్ చేయబడింది,ఇది భారతదేశంలో విపరీతమైన స్థలము, అందమైన తోటలతో సహా భవనం చుట్టూ ఉన్న ప్రతిదీ 52 రోజుల వ్యవధిలో పూర్తయింది. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్




కుమార్ మాట్లాడుతూ.... కల్వరి టెంపుల్ కు వచ్చే భక్తులకు అన్ని విధాన ఏర్పాటు చేశామని భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన అన్నారు. ఈ కల్వరి టెంపుల్ కు ఒక తెలంగాణనే కాక పక్కన ఉన్న కర్ణాటక మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, వివిధ రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల నుండి ఈ కల్వరి టెంపుల్ దర్శించుకోవడానికి లక్షల్లో భక్తులు వస్తారని డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):
ఏసు ప్రభువు ఆశీస్సులు రాష్ట్ర, నియోజకవర్గం మరియు డివిజన్ ప్రజలపై ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆకాక్షించారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ సీఎస్ఐ వెస్లీ చర్చ్ పలు చర్చిలను తదితర పాస్టర్ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్.ఈ సందర్భంగా దైవజనులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.కార్పొరేటర్ చే క్రిస్మస్ స్పెషల్ కేక్ కట్ చేయించి క్రిస్మస్,న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రేమ,సహనం,త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ప్రతిఒక్కరూ ప్రేమతో మెలగాలని పిలుపునిచ్చారు.పండగ వేళ శేరిలింగంపల్లి డివిజన్ లో ఉన్న చర్చిలు యేసు నామస్మరణతో మార్మోగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్,తదితర చర్చ్ పాస్టర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ పండుగ శాంతికీ నిదర్శనం

## -వికారాబాద్ మాజీ జెడ్పిటిసి ప్రమోదని రెడ్డి

తాండూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:-
ప్రపంచమంతా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు శాంతికి నిదర్శనమని వికారాబాద్ మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని మార్వాడి బజార్లో జరిగిన క్రిస్మస్ పండుగ వేడుకలలో ఆమె పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన



కుమారుడు తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పనిచేసిన రోజుల్లో అన్ని మతాల వారికి ప్రాధాన్యత నిస్తూ అందరితో స్నేహపురితంగా పండగలలో పాల్గొన్నారని చెప్పారు. నేడు జరుపుకునే యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవుల లో ఎనలేని ఆనందోత్సవం ఉంటుందన్నారు. అలాంటి తరుణంలో మీతో పాల్గొనే అవకాశం కల్పించిన ఆ దేవుడికి కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు రాకేష్ గౌడ్,క్రైస్తవులు పాల్గొన్నారు.

# గుంతల నుండి హయత్ నగర్ బస్ స్టేషన్ కు మోక్షం ఎప్పుడో?

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 25( ప్రజా జ్యోతి )
లక్షలాదిమంది ప్రయాణికులను నిత్యం వారి గమ్యస్థానాలకు చేర్చుతూ ప్రయాణికుల మనసులో చెరగని ముద్ర వేసుకొని ప్రయాణికుల ఆదరాభిమానాలు చూరగొన్న ఆర్టీసీ సంస్థ కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ఆర్టీసీ సంస్థ ప్రతిష్ట మసకబారు తుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని హయత్ నగర్ లో ఉన్న హయత్ నగర్ ఆర్.టి.సి బస్ స్టేషన్ దుస్థితి ఇది.నిత్యం ఈ బస్ స్టేషన్ మీదుగా ఆర్టీసీ జిల్లా సర్వీసులు,సిటీ బస్సులు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. చాలా రోజుల నుండి బస్ స్టేషన్ ప్రాంగణంలో పెద్ద పెద్ద



గుంతలు ఏర్పడి చిన్న వర్షానికి ఈ గుంతల్లో నీరు చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం వేళల్లో అబ్దుల్లాపూర్మెట్ వైపు కాలేజీలకు స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు బస్సులో ప్రయాణికులు నిండిపోవడంతో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డుపై ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలో బస్ స్టేషన్ ప్రాంగణంలో గల గుంతల పై నుండి బస్సు వెళ్లే క్రమంలో బస్సు కుదుపులకు ఫుట్ బోర్డ్ పై ప్రయాణించే విద్యార్థులకు ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే బాధ్యులు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హయత్ నగర్ బస్ స్టేషన్ నుండి బయటకి వెళ్లే బస్సులు ఈ గుంతల మీదుగా వెలుతుండడంతో బస్సులో ప్రయాణించే ప్రయాణికులు బస్సు కుదుపులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం సాయంత్రం కురిసిన తేలికపాటి వర్షానికి బస్ స్టేషన్ ప్రాంగణం మొత్తం చిన్నపాటి చెరువును తలపించేలా మారిపోయింది. బస్ స్టేషన్ ప్రాంగణంలో గుంతలు ఏర్పడి తాము ఇబ్బందులు పడుతుంటే ఆర్టీసీ అధికారులు స్పందించరా? సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోరా?మా ఇబ్బందులు అధికారుల కంటికి కనిపించడం లేదా అంటూ ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వేసి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంటు నగేష్ నాయక్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):
లోకరక్షకుడు యేసు క్రీస్తు జన్మదినము సందర్భంగా ఆయన విశ్వాసులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను మాదాపూర్ డివిజన్ ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ వాసులు కోటయ్య,వెంకటేష్ బృందం నిర్వహించిన క్రిస్మస్



వేడుకలలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నగేష్ నాయక్.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్,ఎంబీసీ ఛైర్మెన్ జేరిపేట్ జైపాల్ లు హాజరయ్యి వారికి క్రిస్మస్ పర్వ దినశుభాకాంక్షలుతెలిపారు.యేసు క్రీస్తు చూపిన మార్గం ప్రేమా,దయ,కరుణ సాటి మనిషి పట్ల కలిగి ఉండాలని ఈ సంధర్బంగా వారుతెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు తను చూపిన ప్రేమ, కరుణ ద్వారా దేశమంతా విస్తరించిన దయామయుడు అని ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించాలని,కరుణామయుడు యేసు క్రీస్తు జన్మదినం ను క్రిస్మస్ పర్వదినము గా జరుపుకుంటున్న ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాస్టర్ లు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అతిథులు గా వచ్చిన వారికి ప్రత్యేక ప్రార్ధనలు చేసి ప్రభు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,లింగబాబు,నాగేష్,గణేష్ యాదవ్,బ్రహ్మయ్య,సీత,కేశవ్, కృష్ణనాయక్ లు పాల్గొన్నారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: డిఎస్పి రాములు

**మెట్ పల్లి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:**

వయో వృద్ధులను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి డీఎస్పీ రాములు అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్పీని కలిశారు. సీనియర్ సిటీజేన్స్




అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని డీ ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రాములు మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లను వేధించే వారిపై పోలీసు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి ప్రభాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన మాజీ ప్రధాని వాజ్ పెయి జయంతి వేడుకలు..

**మెట్ పల్లి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:**

పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పెయి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసినారు.
అటల్ బిహారీ వాజ్పేయి చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది నేషనల్ హైవేలు, ఉపాధి హామీ పథకం, కార్గిల్ యుద్ధం, అణు పరీక్షలు ఎన్నో పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా చూసిన గొప్ప మహనీయుడు అటల్ బిహారీ వాజ్పేయి అని గుర్తు చేసుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్,



జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివం , బీజేవైఎం రాష్ట్ర కార్యకర్త సభ్యులు దోనికిల నవీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సుంకేటి విజయ్, తప్పెట రజిని, చింతల శ్రీకర్ గౌడ్, తోకల సత్యనారాయణ, జుంగుల అనిల్ గౌడ్, బొడ్ల నాగేష్ ,కలాలి రాజిరెడ్డి, బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, తునికి వేణుగోపాల్, కొండ్లెపు శ్రీనివాస్, మర్రి నందకిషోర్ , భాస్కర్, బొడ్ల గౌతం, దండికే నరసయ్య, ఉమేష్. దత్తు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్

**కరీంనగర్, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**

కరీంనగర్ పట్టణలోని సిఎస్ఐ వెస్లీ కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్



నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అనంతరం చిన్నారులతో, పాస్ట్రేట్ కమిటీ మెంబెర్స్ తో కలిసి కేక్ కట్ చేసారు.క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ఐ చర్చి పాస్ట్రేట్ చైర్మన్ రెవ.ఆర్ పాల్ కొమ్మాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ దేవదాస్,కోశాధికారి నెల్సన్,కమిటీ సభ్యులు కాల్వ వినయ్ కుమార్,రేఖా ఫ్రాన్సిస్,సాగర్,ప్రదీప్ కుమార్, బొబ్బిలి విక్టర్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి నుండి కొలిమికుంట వరకు రోడ్డు బాగుచేయండి

### రాష్ట్ర రహదారి మరమ్మతు పనులకు ఎమ్మెల్యే ఆదేశం

**చొప్పదండి, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):**

కరీంనగర్ నుండి రాయపట్నం వెళ్ళు రాష్ట్ర రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని, వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను



ఆదేశించారు. వాహన చోదకులు ప్రమాదాలకు గురికావడంతో పాటు మండల కేంద్రం నుండి నిత్యం వెళ్ళు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసుకువచ్చారు. దీంతో చొప్పదండి నుండి కొలిమికుంట వరకు దెబ్బతిన్న రొడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం అధికారులతో చరవాణిలో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేసి వాహనాల ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ , ముద్దం తిరుపతి, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి దేవిడ్,రాజేందర్ రెడ్డి, మావురపు రాములు, పిట్టల వెంకటేష్,సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,జక్కుల అనిల్, మారం శ్రీనివాస్ యాదవ్, చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, గుంటి స్వరూప,మచ్చ రమేష్, యామ తిరుపతి, బండారి ఆంజనేయులు, కనుమల్ల రాజశేఖర్,బోడిగే తిరుపతి, సోమిడి శ్రీనివాస్,గంగారాం, కళ్యానపు శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సినిమా వాళ్లు తప్ప పేద ప్రజలు కనబడరా!

### – రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబానికి సినిమా వాళ్లు తప్ప సామాన్య ప్రజలు కనిపించరని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తూ అదే వేదిక పైనుండి ముఖ్యమంత్రిని విమర్శించడం సంజయ్ కి మతిభ్రమించింది అనడానికి నిదర్శనం అని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయింది ఈ సంవత్సరంలో ఏం పని చేశాడు అని సంజయ్ నిలదీయడం అవివేకమని కెసిఆర్ లాగా ఫామ్ హౌస్ లో పండి పరిపాలన చేయడం లేదని ప్రజల్లో ఉంటూ ప్రజా పాలన చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని జువ్వాడి కృష్ణారావు అన్నారు కల్వకుంట చంద్రశేఖర రావు ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సరకాలం పూర్తయిందని ఆయన ఈరోజు వరకు అసెంబ్లీకి ఎందుకు హాజరు కాలేదో మాట్లాడే దమ్ము సంజయ్ కుందా అని నిలదీశారు మొత్తం కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజల రక్త మాంసాన్ని జలగల్లా పట్టిపీడించారని కల్వకుంట్ల చంద్రశేఖర రావును మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ కుటుంబం వరకు తెలంగాణ ప్రజలను దోపిడీ చేశారనికేసీఆర్ ఈ సంవత్సర




కాలంలో తెలంగాణ ప్రజల నుండి ఎమ్మెల్యే జీతం రూపంలో తీసుకున్న డబ్బులన్నీ కూడా రికవరీ చేయాలని జువ్వాడి కృష్ణారావుడిమాండ్ చేశారు ఒక దళితుడు అసెంబ్లీ స్పీకర్ గా సభధ్యక్షుడు హొదాలో ఉండడం చూసి ఓర్వలేక అహంకారంతో అసెంబ్లీకి రావడం లేదని కానీ ఇతర జీతభత్యాలు అన్నీ కూడా తెలంగాణ ప్రజల నుండికేసీఆర్ తీసుకుంటున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి సిగ్గుండాలని సామాన్య బీద ప్రజలవైపు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిలబడుతుందని సినిమా వాళ్ళ వైపు కల్వకుంట కుటుంబము నిలబడుతుందనిఅన్నారు గతంలో కొండగట్టు వద్ద ప్రమాదం జరిగి 60 మందిసామాన్య ప్రజలు మరణిస్తే కనీసం వారిని చూడడానికి ఆ కుటుంబాలను పరామర్శించే తీరిక లేనటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇతర పారిశ్రామికవేత్తల సంపన్నుల కుటుంబాలలోఏవరైనా మరణిస్తే హుటాహుటిన వెళ్తారని అన్నారు ఈరోజు కూడా మొత్తం కల్వకుంట్ల కుటుంబ%శీ% అదే బాటలో నడుస్తుందని అన్నారు తొక్కిస్లాటలో మరణించిన బీద మహిళ పట్ల ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన దర్మం వైపు నిలబడ్డారని కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసీఆర్ ను మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ వరకు అధర్మం వైపు నిలబడ్డారని ప్రభుత్వాలు చట్టాలు బాధితుల వైపు సామాన్య ప్రజల వైపు నిలబడాలి అది ధర్మం కనుక రేవంత్ రెడ్డి సామాన్య ప్రజల వైపే ఎప్పటికీ ఉంటారని కల్వకుంట్ల కుటుంబంలో అధర్మం వైపు నిలబడరని అన్నారు సినిమా వాళ్ల గురించి మాట్లాడే ముందు నీకు ఓట్లేసిన పేద ప్రజల గురించి ఆలోచించు సంజయ్ సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి నీకు సిగ్గు అనిపించడం లేదా అని జువ్వాడి కృష్ణారావు అన్నారుఈ కార్యక్రమం లో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి పుప్పాల ప్రభాకర్ డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రాజోజీ సదానంద చారి నేమూరి భూమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు వసీం, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి ,మాజీ సర్పంచ్ రాజోజి భూమయ్య, మేకల నరసయ్య, భూస రాజేశ్వర్, సదుల వెంకటస్వామి, బోయిని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ గతినే మార్చిన యేసుక్రీస్తు పుట్టుక

- **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
- **ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ఏకైక పండుగ క్రిస్ మస్**
- **క్రీస్తు శకం,క్రీస్తు పూర్వం యేసుక్రీస్తు పుట్టుకతో ప్రారంభం**
- **నాచుపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**కొడిమ్యాల,డిసెంబర్ 25,(ప్రజాజ్యోతి):**

మండలం నాచుపల్లి గ్రామంలోహెక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2



గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మాట్లాడుతూ యేసుక్రీస్తు పుట్టుక ప్రపంచ గతినే మార్చిందని,ప్రపంచ వ్యాప్తంగా,గ్లోబల్ ఫెస్టివల్ గా నిర్వహించుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని,క్రీస్తు శకం,క్రీస్తు పూర్వం క్రీస్తు పుట్టడం వల్ల జరిగిందని మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా సండేస్కూల్ పిల్లలు చేసిన డ్యాన్సులు,పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాస్టర్ స్టీఫెన్ క్రీస్తు పుట్టుకలోని పరమార్ధాన్ని వివరించాడు.ఎమ్మెల్యే చర్చి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,పిడుగు ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్,గాజుల శంకర్ గౌడ్,మార్కెట్ కమిటీ



డైరెక్టర్ బర్ల లింగయ్య, తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్, అంతడుపుల జలందర్, తిరుమలేష్,నవీన్,భరత్, తిరుపతి,విక్రమ్, పార్టీ నాయకులు, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

## పలు చర్చి లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా లోని పలు చర్చి లలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో పిల్లలు పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు. క్రిస్మస్ సంబరాలు లో సాంట వింతలు,




ప్రేమ సందేశాలు వినిపించారు. జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు మెరుస్తూ కొనసాగాయి ఈ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలంకరించిన క్రిస్మస్ చెట్లు, రంగురంగుల దీపాలు, బహుమతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పిల్లల కోసం సాంతా క్లాజ్ పాత్రలో వేషధారణ చేసి ఉల్లాసంగా బహుమతులు పంచిన దృశ్యాలు ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ కేక్ కట్ చేస్తూ ఆనందం పంచుకున్న కుటుంబాలు, స్నేహితులు, సహోద్యోగులు ఈ పండుగకు ప్రత్యేకతను తెచ్చారు. ప్రేమ, శాంతి సందేశం క్రిస్మస్ పండుగ ప్రపంచానికి ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం అనే విలువలపై దృష్టి సారించే సందేశం అందిస్తుంది అని చెప్పారు . పేదలు, అనాథలు, వృద్ధుల హాస్టళ్ళలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానవతా దృక్పథం వెలుగొందింది అని పేర్కొన్నారు. యువత సంఘసేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మార్కెట్లలో



సందడి క్రిస్మస్ పండుగకు మార్కెట్లు కొత్త దుస్తులు, బహుమతులు, అలంకరణ సామగ్రితో కళకళలాడాయి. షాపింగ్ మాల్స్, బజార్లలో జనసంద్రం చోటుచేసుకుంది. ప్రతీ ఏటా వలే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన ఆఫర్లు వినియోగదారులను ఆకర్షించాయి. సాంతా క్లాజ్ – పిల్లల మిత్రుడు క్రిస్మస్ పండుగలో సాంతా క్లాజ్ పాత్ర ఎంతో ప్రత్యేకమైనది. పిల్లల కోసం వినూత్నమైన బహుమతులతో వచ్చిన సాంతా, వారికి ఆనందాన్ని అందిస్తూ క్రిస్మస్‌ను మరింత ప్రత్యేకంగా మారింది. ఈ క్రిస్మస్ అందరికీ శాంతి, ప్రేమ, సంతోషాలను అందించాలనే ఆకాంక్షతో సాగే ఈ వేడుకలు, మానవ సంబంధాలను మరింత బలపరిచే పండుగగా నిలుచింది.

## నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం అటల్ జీ

### వాజపేయి 100వ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి వస్త్రాలు పంపిణీ చేసిన బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి.

**కరీంనగర్,డిసెంబర్ 25, ప్రజాజ్యోతి,**

నైతిక విలువలకు కట్టుబడి దేశ భద్రతను, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్లడడమే కాకుండా స్వపక్షం, విపక్షాలకు ఆదర్శప్రాయుడు మన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ అటల్ బిహారి వాజపేయి గారని వారి 100వ జయంతి సంధర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు.
డిసెంబర్ 25, బుధవారం రోజున వాజపేయి గారి చిత్రపటానికి నివాళులు అర్పించడమే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ 40వ డివిజన్ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి పాంట్స్, షర్టులతో పాటు మహిళ కార్మికులకు చీరలు పంపిణి చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే వాజపేయి గారి 100వ జయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లాలోని వార్డులు, గ్రామాలు, మండలాల పరిధిలో చెడు వ్యర్థాలను, వాసనలను భరిస్తూ తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను స్థానిక బీజేపీ కార్యకర్తలు, నాయకులు అన్ని రకాలుగా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నేత బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు బేతి సుమలత, కట్ట సాయికృష్ణ, వావిలాల రోహిత్ రెడ్డి, ఉమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల రత్నాకర్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## అటల్ బిహారీ వాజ్ పాయ్ కి నివాళులర్పించిన కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి)**

అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్యాలయంలో కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్



భారతరత్న , మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాలలో ఒక నూతన శకానికి నాంది పలికిన గొప్ప రాజనీతిజ్ఞుడు , తన చివరి శ్వాస వరకు దేశ సేవకే జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు, నిష్కలంకుడు , కర్మజీవి , అజాతశత్రువు , భరతమాత ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి డివిజన్ పక్షాన ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో గడప భాస్కర్, గాండ్ల నరేష్, కే రామన్న, బండారి రవీందర్, చుక్క రాజు, శ్రావణ్, భాస్కర్, చారి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విలీన సభను జయప్రదం చేయండి

### న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్న

**గోదావరిఖని , డిసెంబర్ 25(ప్రజాజ్యోతి)**

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 28న నిర్వహించ తలపెట్టిన విలీన సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే.రాజన్న విజ్ఞప్తి చేశారు.బుధవారం గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయం లో పార్టీ కార్యకర్తలకు ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ప్రధాన వక్తగా సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్ సింగ్ ఖట్కర్ హాజరైతారని,కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను



అమలు చేస్తూ ప్రజల మధ్య ఉన్న సోదర భావాన్ని దెబ్బతీస్తుందన్నారు.పది ఏళ్ల కాలంగా కార్పోరేట్ విధానాలను అవలంబిస్తూ దేశ సహజ సంపదనంతా దోచిపెట్టిందన్నారు.దేశంలో ఆకలి, అసమానతలు,నిరుద్యోగం,హక్కుల హనన,ప్రశ్నించే వారిని అణిచివేయడం నిత్య కృత్యంగా మారిందని విమర్శించారు.కష్ట కాలంలో దేశంలో ఉన్న విప్లవకారులు అంతా ఐక్యమై ప్రజల తరఫున పోరాటం చేయాలన్నారు.నక్సల్ బరి,శ్రీకాకుళం,గోదావరిలోయ పోరాటాల ప్రేరణతో ఏర్పడిన న్యూడెమోక్రసీ పార్టీ ప్రజల తరపున పోరాడిన ఘన చరిత్ర ఉందన్నారు.అనేకమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ఆకాంక్షించారన్నారు.అమరవీరుల ఆశయ సాధనకు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యమవుతున్నాయన్నారు.బవిష్యత్తులో విప్లవకారులందరినీ ఐక్యం చేసి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. అనంతరం సభ వాల్పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఎస్ సీ సీ డబ్ల్యూ యు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ.వెంకన్న,ఐఎఫ్టీయు నాయకులు ఈ.నరేష్,బి.అశోక్,చిలుక శంకర్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య,పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి మల్లేష్,కాదాశి లింగమూర్తి,ఎం దుర్గయ్య,ఎం కొమరయ్య,ఎడ్ల రవికుమార్,ఆర్ రాయమల్లు,కే.మల్లేశం పాల్గొన్నారు.

## కరీంనగర్ టూటౌన్ సీఐగా కె .సృజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 25,ప్రజాజ్యోతి,**

కరీంనగర్ టూటౌన్ సీఐ గా కొరిపల్లి సృజన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుత సీఐ గా పని చేస్తున్న విజయ్ కుమార్ ను బదిలీ చేస్తూ ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు.2007 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన సృజన్ రెడ్డి ఎస్ఐ గా పనిచేస్తూ అనంతరం 2017లో సీఐగా పదోన్నతి పొందిన ఆయన జమ్మికుంట,టాస్క్ ఫోర్స్, ఎస్బి సిఐ లుగా విధులు నిర్వర్తించి ఉన్నత అధికారుల వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు,ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.మట్కా,గుట్కా, పేకాట,ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా స్టేషన్లోని ఎస్ఐలు,సిబ్బంది సీఐకి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయి

## ఆర్.సి.యం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

**టేకులపల్లి/ డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి) :** సులానగర్ లోనీ ఆర్.సి.యం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ బోధకులకు, సోదరీ, సోదరీమణులకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయినీ వారు అన్నారు. క్షమాగుణం,శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికి



ఆచరణీయమని అన్నారు. దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని కోరం కనకయ్య అన్నారు. పండగలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, కాలే ప్రసాద్ రావు, భూక్య శివలాల్, రాసమల్ల నరసయ్య, ఈది గణేష్, ఉండేటి బసవయ్య, అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి ఇర్మియ, కర్లపూడి సునీల్, ఉండేటి చెన్నయ్య, చింతమల్ల వీరస్వామి,బల్లెం సురేష్, బల్లెం బిక్షం, చర్చి సంఘ పెద్దలు, యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ యేసుక్రీస్తు దీవెనలు ఉండాలి

**ఇల్లందు/ డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి) :** ప్రజలందరికీ యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పలు చర్చిలలో ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన



మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ప్రపంచంలోనే అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఫాదర్లు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు ఉల్లింగ సతీష్, పాయం కృష్ణ ప్రసాద్, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత ఏపూరి బ్రహ్మం మృతి

## నివాళులర్పించిన కోరం, కూనంనేని పాడే మోసిన కూనంనేని

**ఇల్లందు/ డిసెంబర్ 25,( ప్రజాజ్యోతి) :** సిపిఐ నాయకులు, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏపూరి బ్రహ్మం (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం అయన స్వగృహమైన ఇల్లందులో మృతిచెందారు. ఏపూరి బ్రహ్మం మృతి వార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర





కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు సిపిఐ కార్యాలయం విఠల్ రావు భవన్ లో మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో బలమైన నాయకున్ని కోల్పోయామని, అయన మృతి, ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటన్నారు. బ్రహ్మం ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏపూరి బ్రహ్మం అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సంఘ సభ్యులు కె. సారయ్య, మిర్యాల రంగయ్య, బ్రాంచ్ సెక్రెటరీ యండి. నజీర్ అహ్మద్, పట్టణ, మండల కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడత ఐలయ్య, కౌన్సిలర్ రవీందర్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, సిపిఐ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**సత్తుపల్లి డిసెంబర్25 ప్రజా జ్యోతి** క్రిస్మస్ పర్వదిన సందర్భంగా క్రైస్తవులు ఎక్కువగా ఆరాధించే పండగ క్రిస్మస్ రోజున వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు చర్చిలోకి వెళ్లి క్రైస్తవులకు స్వీట్స్,కేక్ బాక్స్ లను అందజేశారు. వారితో ఆలయాల్లో పాల్గొని



ప్రార్థనలు జరిపి,ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండగ రోజున ప్రతి క్రైస్తవుడు ఆనందంగా గడుపుతారని, క్రీస్తు మార్గం సన్మార్గం అని ఆయన గురించి కొనియాడారు. ఆయన వెంట దీపక్,లక్ష్మణ్, పాస్టర్లు,క్రైస్తవులు పాల్గొన్నారు.

# న్యూ డెమోక్రసీ పార్టీ విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

**టేకులపల్లి/డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి) :** టేకులపల్లి మండల కేంద్రంలోని కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం రెండు సిపిఐ ఎంఎల్ ( న్యూ డెమోక్రసీ) పార్టీల విలిగిన సభ హైదరాబాదులోని సుందర విజ్ఞాన భవన్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఏఐకేఎంఎస్ జిల్లానాయకులు భూక్య హర్జ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనీ వివిధ ఎంఎల్ పార్టీ గ్రూపులు ఏకతాటి మీదికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్రంలో,దేశంలో ప్రజల మధ్య చీలిక తీసుకువచ్చి ప్రజా ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సంఘటిత ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు .ఇప్పటికే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్రంలో నీ దేశంలోని వివిధ ఎం.ఎల్ గ్రూపులు గా ఉన్న ఎంఎల్ పార్టీలతో చర్చలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కలిసి వచ్చే పార్టీలను కలుపుకుంటూ కలిసి రానీ భావ సారూప్యత గల పార్టీలతో ఐక్య కార్యచరణ కొనసాగించాలని తద్వారా భవిష్యత్తులో ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భావిస్తుందని వారు అన్నారు. వివిధ ఎంఎల్ పార్టీ గ్రూపులుగా విడివడి పని చేయడం మూలాన ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ప్రజా ఉద్యమాలకు కూడా ఇది నష్టదాయకమని వారు అన్నారు. రాబోయే కాలంలో వివిధ విప్లవ గ్రూపులతో



కొనసాగుతున్న ఎం. ఎల్ పార్టీలు ఐక్యమై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు . ఈ నెల28 వ తేదీనా జరుగు రెండు పార్టీల విలీన సభకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నోముల భానుచందర్ ఏఐకేఎంఎస్ ఎంఎస్ జిల్లా నాయకులు గుగులోత్ రామ్చందర్ ,బానోతు వెంకట్రాం, ధరావత్ వెంకన్న, బోడ మంచా,భూక్య నర్సింగ్, మాజీ సర్పంచ్ భూక్య కిర్య, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## రామవరం సిఎస్ఐ చర్చిలో ప్రసంగిస్తున్న కూనంనేని

**సింగరేణి రుద్రంపూర్/ డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి) :** అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు



బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని, అయన ఆశించిన లోక నిర్మాణంకోసం అందరూ పాటుపడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని సీఎస్ఐ, ఆర్సిఎమ్, బెతానీయ, పెంతికోస్తు తదితర చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో అయన పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్కు కట్ చేసి క్రైస్తవ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడం కోసమేనని అన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్న రాజాకీయ అసాంఘిక శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చీల అభివృద్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేసేవిదంగా కృషి చేస్తానని తెలిపారు. చర్చీల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు కంచర్ల జమలయ్య, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు యాకూబ్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం అంబేద్కర్ సెంటర్ దగ్గర మనుస్త్రతిని దహనం చేయడం జరిగింది

## ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మనుధర్మం అనే పుస్తకాన్ని మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాల్చి నిరసన తెలియజేశాడు.. ఇది ఒక చారిత్రక సంఘటన మిత్రులారా ఒక పుస్తకాన్ని కాల్చడం వల్ల మనువాద



భావజాలం తొలగిపోదు మనువాద భావజాలాన్ని తూర్చి పెట్టాలి అంటే ప్రజల్లో ప్రశ్నించే తత్వం హేతువాద భావజాలం పెంపొందించాలి... ప్రధానంగా ప్రజల్లో నాస్తికత్వాన్ని ప్రచారం చేయాలి అనువాదానికి ప్రత్యామ్నాయం నాస్తికత్వం కాబట్టి మనువాదాన్ని కాల్చడంతో పాటు ప్రజల్లో హేతువాద భావజాలాన్ని ప్రచారం చేయటం ప్రతి అంబేద్కరిస్తూ తన బాధ్యతగా స్వీకరించాలి. మతాన్ని కులాన్ని అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి పార్టీ ప్రజల మధ్య చిచ్చు పెట్టి అధికారం చేయగలుగుతుంది.. భారతీయ జనతా పార్టీ కుట్టలు కుతంత్రాలు ప్రజలకు తెలియాలి అంటే మతం పేరుతో బిజెపి మోడీ చేస్తున్న విధానాలని ప్రజలకు అర్థం చేయించాలి. అంబానీ అధాని లాంటి బడా పెట్టుబడిదారులకు ప్రజలను దోపిడీ చేస్తూ ఏ విధంగా పాలన కొనసాగిస్తుందో అర్థం చేయించాలి. బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిబాపూలే పెరియార్ లాంటి మహనీయుల తాత్వికతని ప్రజలకు అర్థం చేయించినప్పుడు మాత్రమే బిజెపిని ప్రజలు తిప్పి



కొట్టగలరు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతటి వీరభద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, జిల్లా నాయకులు ఎల్లయ్య గారు,ఎర్ర గంగాధర్, తురక నాగేశ్వరరావు,పేరం మల్లయ్య, తలారి రాధాకృష్ణ, గాదరి బాబు,దాసరి శ్రీను, ప్రజా గాయకుడు పాగి వెంకన్న, సంజీవరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనుస్త్రధర్మని మంటల్లో కాల్చి వేయటం జరిగింది.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

## చర్చిలకు కేకులు, స్వీట్ బాక్స్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**సత్తుపల్లి డిసెంబర్25 ప్రజా జ్యోతి.** క్రైస్తవులు కు అత్యంత ప్రీతికరమైన పండుగ,క్రిస్మస్ పర్వదినం ఈ సందర్భంగా క్రైస్తవులంతా తెల్లవారుజాము నుండి ఆలయాల్లో





ప్రార్థనలో ముమ్మరంగా పాల్గొన్నారు. పాటలతో జీసస్ ను పూజించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రతి చర్చికి వెళ్లి ప్రార్థనలో పాల్గొని, స్వీట్ బాక్స్ లు,కేకులు అందజేసి ప్రార్థనలో పాల్గొన్నారు. చర్చికి వచ్చిన భక్తులను పలకరిస్తూ,ఆప్యాయంగా వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఘనంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగని, ఏసుప్రభు క్రైస్తవల కోసం, ప్రజల మార్పు కోసం మానవ రూపంలో పుట్టి, మనుషులను శాంతి మార్గం వైపు,నడిపించే విధంగా మానవ రూపాన్ని ఎంచుకున్నారన్నారు. భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు రక్షణ పొందాలని, సత్యమును గూర్చి అనుభవం, జ్ఞానం పొందాలని,అందుకే రక్షకుడు ఉదయించాడని ఆమె తెలిపారు. ఆయనకు అన్ని సౌకర్యాలు ఉన్న తను తాను తగ్గించుకునే విధంగా బెత్లహేములో ఒక పశువుల పాకలో జన్మించడం ఆయన నిదర్శనానికి ఆదర్శం అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన మార్గంలో నడుచుకుంటూ,తప్పు చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి చర్చిలోకి దంపతులు,కాంగ్రెస్ నాయకులు హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చిలలో క్రైస్తవులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదే చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,రఫీ,



కమల్ పాషా,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,భీమిరెడ్డి సుబ్బారెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,గంగ్ర విజయ సారధి రెడ్డి,డిఎన్ చారి, వినుకొండ కృష్ణ,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, తోట సుజలారాణి, పాస్టర్లు, క్రైస్తవులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఇల్లందు/ డిసెంబర్ 25,( ప్రజాజ్యోతి) :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని పలు చర్చిలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కోర్టు ఏరియాలో గల సిఎస్ఐ, హెబ్రోన్ ప్రార్థన మందిరం, జెకె కాలనీలో ఉన్న సిఎస్ఐ చర్చిలలో ఎమ్మెల్యే కోరం



కనకయ్య ప్రార్థన నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ డానియల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు హాజరయ్యారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, ఐఎన్టియుసి నేతలు జె. వెంకటేశ్వర్లు, మహబూబ్, యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్, నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పింగళి నరేష్, సుదర్శన్ కోరి, గోపగాని రాజు, వార్డు కౌన్సిలర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జిల్లా కేంద్రంలో సిపిఐ వసంతోత్సవ ప్రదర్శన

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా

**లక్ష్మీదేవిపల్లి/ డిసెంబర్ 25, ( ప్రజాజ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గురువారం అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ



జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా తెలిపారు. బుధవారం శేషగిరిభవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ శత వసంతోత్సవాలను ప్రారంభిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన కూలి లైన్ సూర్యోదయ పాఠశాల నుంచి ప్రారంభమై ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరుకు కొనసాగుతుందని, శత వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వంద మంది రెడ్ షర్ట్ వాలింటర్స్ పార్టీ జెండాలతో కవాతు నిర్వహిస్తారని తెలిపారు. పోస్టాఫీసు సెంటరులో జెండావిష్కరించిన అనంతరం సభ నిర్వహిస్తామని తెలిపారు. ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో నియోజకవర్గ స్థాయి శత వసంతోత్సవాల బహిరంగ సభలు నిర్వహించబోతున్నామని తెలిపారు. కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని సాబీర్ తెలిపారు.

# మంగాపురం తండా గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నేలకొండపల్లి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీస్తు పుట్టిన ఈ శుభదినం మీ కుటుంబంలో అందరికీ ఆరోగ్యం,



ఆనందం కలుగజేయాలని, క్రీస్తు చూపిన మార్గం సర్వమానవాళికి ఆచరణీయమని.. క్రీస్తు దయ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, నేలకొండపల్లి మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,ధనవాత్ సంతోష్,పాల్తియ రాజా, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న జీయర్ స్వామికి సారే అందించిన రేజర్ల భక్త బృందం

**సత్తుపల్లి డిసెంబర్25 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని రేజర్ల గ్రామం లో వికాసతరంగణి భక్తబృందం,ప్రముఖ





ప్రవచన కర్త నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ మాచార్యస్వామి ఆధ్వర్యంలో మంగళగిరిలో ధనుర్మాసం నిర్వహిస్తున్న పరమహంస పరివ్రాజకులు పద్మభూషణులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామిని బుధవారం కలిసి గోదా అమ్మవారికి,భక్త బృందం ఆధ్వర్యంలో సారే సమర్పించారు.ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి గోష్టి,అందరికీ మంగళాశాసనం చేసి, రామకృష్ణ మాచార్యులను, ఘనంగా సత్కరిస్తూ, గోషిని,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలని మంగళ శాసనం చేశారు.ఈ కార్యక్రమంలో అమరావది కృష్ణ చైతన్య , సాయి కిరణ్, కిషోర్,బాల లీలా కృష్ణ,, కృష్ణస్వామి, రామారావు కొనకళ్ల సత్యవతి,రత్నకుమారి, కోటేశ్వరి,వనమాలక్ష్మి, సీత,సంధ్యారాణి పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పేయి 100వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజా జ్యోతి, దుబ్బాక, డిసెంబర్ 25: భారత దేశ మాజీ ప్రధాన మంత్రి భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి (100)



వ జయంతి సందర్భంగా దుబ్బాక పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద బిజెపి నాయకులు కలసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా సత్తు తిరుమల్ రెడ్డి సీనియర్ నాయకులు గవ్వల రమేష్ గాజుల భాస్కర్ సుంకోజు ప్రవీణ్ కుమార్ దళిత మోర్చాపట్టణ ఉపాధ్యక్షుడు ఆస రాజు, యాదవ రెడ్డి , శ్రీశైలం శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

సిద్దిపేట,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): సిద్దిపేట బెజ్జంకి మండల కేంద్రంలోని ఏవంలికల్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నివసించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా క్రిస్మస్ వేడుకలలో స్వేరోస్ రాష్ట్ర బోర్ర సురేష్ కుమార్ కార్యవర్గ



సభ్యులు మాట్లాడుతూ కేకు కట్ చేసి. క్రిస్టమస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో స్వేరో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొరివి తిరుపతి, పెద్దన్న, బొనగం లక్ష్మీనారాయణ, రూపేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు భువనగిరి రాజ్ కుమార్, చర్చి పాస్టర్లు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యూస్ కోసం పిచ్చి పనులు

### విద్యుత్ స్తంభంపై యువతి రీల్స్... నెట్టింట వైరల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో వ్యూస్ కోసం యువతీయువకులు ఎలాంటి సాహసాలు చేయడానికైనా వెనుకాడడం లేదు. కొందరు యువతులైతే.. యువకుతలతో పోటీ పడి మరీ డేంజరస్ స్టంట్స్ చేయడం చూస్తున్నాం. ఇలాంటి షాకింగ్ ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఓ యువతి విద్యుత్ స్తంభంపై చేసిన నిర్వాకం చూసి అంతా అవాక్కవుతున్నారు. ఈ వీడియో చూసిన వారంతా.. "వామ్మో.. పిచ్చి పీక్స్‌కు వెళ్లిందే".. అంటూ కామెంట్లు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఎలాగైనా సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వాలనే ఉద్దేశంతో ఓ యువతి చివరకు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలను ఎక్కేందుకు సిద్ధమైంది. అనుకున్నదే తడవుగా స్తంభాలను చకచకా ఎక్కేసింది. అంతటితో ఆగకుండా వాటిపై నిలబడి విద్యుత్ వైర్లను పట్టుకుని అటూ, ఇటూ కదులుతూ డాన్స్ కూడా చేసింది. ఇలా చాలా సేపు ఆ యువతి అక్కడే నిలబడి డాన్స్ చేస్తూ కెమెరాకు ఫోజులు ఇచ్చింది. వ్యూస్ కోసం ఈమె చేసిన ప్రమాదకర విన్యాసం చూసి అంతా అవాక్కవుతున్నారు. అయితే ఆ స్తంభానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎలాంటి ప్రమాదమూ జరగలేదు. కానీ ఇలాంటి వీడియోలు చూసి మిగతా వారు కూడా ఇలా ప్రయత్నిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. "పిచ్చి పీక్స్‌కు వెళ్లడమంటే ఇదే".. అంటూ కొందరు, "ఇలాంటి వారికి శిక్షలు వేస్తే.. మరొకరు ఇలాంటి ప్రమాదకర విన్యాసాలు చేయరు".. అంటూ మరికొందరు, వివిధ రకాల ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 30 వేలకు పైగా లైక్‌లు, 2.8 మిలియన్‌కు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

## ఐఫోన్ 15.. రూ.26999కే.. ఫ్లిప్‌కార్డు బంపర్ ఆఫర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా 15 128 ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్‌ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది. ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుంది ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

## కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుంది : అతిషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుందని, పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిపై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిపై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు.

## రాయపోల్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి వేడుకలు

### -బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్

రాయపోల్‌హడిసెంబర్ 25 ప్రజా జ్యోతి

పార్టీలకతీతంగా భారతదేశ ప్రజల మనసు గెలిచిన మహానేత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పయి అని రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పయి శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహా వాజ్ పయి ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నప్పుడే దేశాన్ని తన నాయకత్వంతో నవభారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు అన్నారు. భారతదేశ పదోహా ప్రధానమంత్రిగా, బిజెపి కురువృద్ధుడుగా, పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వాజ్ పయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి వాజ్ పయి అందించిన సేవలను గుర్తించి దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. జీవితాంతం వివాదరహితుడిగ, నీతి నిజాయితీతో రాజకీయాల్లో కొనసాగిన నికార్సైన నాయకుడు వాజ్ పయి అన్నారు. నేటితరం రాజకీయ నాయకులు వాజ్ పయి ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో రాయపోల్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, ఓబీసీ మండల అధ్యక్షులు నామసాని స్వామి, ఉపాధ్యక్షులు గల్వ సంతోష్ రెడ్డి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పుట్ట కరుణాకర్, సీనియర్ నాయకులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వాజపేయి శత జయంతి వేడుకలు

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 25, ( ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో బుధవారం ఆదిలాబా ద్ జిల్లాలో



మాజీ ప్రధాని అట ల్ బిహారీ వాజ్పాయ్ శత జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాజ్పాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిం చారు. వివిధ మండల కేంద్రా లలో నియోజకవర్గ కేంద్రాలతో పాటు పలు గ్రామాలలో కూడా బిజెపి నాయకులు వాజ్పేయి శతజయంతి వేడుకలను జరు పుకున్నారు.

### ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ..

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రధాని వాజ్పేయి జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాల యంలో భారత దేశ మాజీ ప్ర ధాని అటల్ బిహారీ వాజ్పా య్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ని వాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రధానిగా, ప్రతిపక్ష నాయకుడి గా, పార్ల మెంటేరియన్ గా, భా రత దేశానికి అనేక సేవలు అం దించారని ఆయన అన్నారు. అదిలాబాద్ జిల్లాతో ఆయన కు అవినావ భావ సంబంధం ఉందని, జాతీయ రహదారి ని ర్మాణం తో పాటు సుజలధార పథకానికి బేల మండలం ఆ వాల్పూర్ గ్రామంలోనే శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశా రు. అదిలాబాదులో ఒకరోజు బస కూడా చేశారని ఆయన అన్నారు. వాజ్పేయి ఆలోచన లు ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం వల్లనే భారతదేశం ఆర్థిక వ్యవ స్థలో ఐదో స్థానానికి చేరిందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు వరుసలో చివరి వ్యక్తి వరకు చేరాలనేది ఆయన సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మా నందం, వేణు గోపాల్, చిలు కూరి జ్యోతి రెడ్డి, లాలాము న్నా, భాజాపా నేతలు మయూ ర్



చంద్ర, జోగు రవి, ప్రవీణ్, భీ మ్సేన్ రెడ్డి, రాకేష్, సోమ రవి, తదితరులు పాల్గొన్నారు.

### నేరడి గొండలో..

మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బీహారీ వాజపేయి శత జయంతి వేడుకలు నేరడిగొండ మండల కేంద్రంలో బీజేపీ ఆ ధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. బీజేపీ మండల అధ్యక్షు లు సాబ్లే సంతోష్ సింగ్ ఆయ న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూభారత రాజకీయాల్లో భీష్మ పితామహుడిగా కీర్తి గ డించిన అటల్ బీహారీ వాజ పేయి దేశంలో ఎన్నో సంస్కర ణలు తెచ్చారని, ఆయన ప్రధా నిగా ఉన్న సమయంలో కార్గిల్ విజయం, పోక్రాన్లో అణు పరీక్ష నిర్వహించి దాయాది పాకిస్థా న్ కు, అగ్ర రాజ్యాలకు దేశ స త్తాను చాటారని అన్నారు. ప్ర ధానమంత్రి గ్రామీణ సడక్ యో జన ద్వారా గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నా యకులు, కార్యకర్తలు, పాల్గొ న్నారు.

### ఇచ్చోడలో...

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి క్షత జయంతి వేడు కలు ఇచ్చోడ మండల కేంద్రం లో ఘనంగా జరుపు కున్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఆయన దేశానికి, పార్టీకి చే సిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు కేంద్రె నారాయణ జిల్లా నాయ కులు కదం బాబారావు, భీమ్ రెడ్డి,చంద్రశేఖర్, అంబేకర్ పాం డు తదితరులు పాల్గొన్నారు.



## మిత్రపక్షాల మధ్యమరింత సమన్వయం

మొదటిపేజీ తరువాయి..

ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్టు తెలిసింది. వాజ్‌పేయీ శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్టు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్టు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గ్టటెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్ఎల్ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

మొదటిపేజీ తరువాయి..

చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు.



ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్ధాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీటతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.

## 2కోట్ల సాయం..

మొదటిపేజీ తరువాయి..

ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని, వెంటిలేషన్ తీసేశారని,. బాలుడు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నానని అన్నారు. న్యాయపరమైన అంశాల కారణంగా బాధిత కుటుంబ సభ్యులను కలవలేకపోతున్నా. అన్ని రకాల అనుమతులు తీసుకుని శ్రీతేజ్‌ను 10 రోజుల క్రితం పరామర్శించా. ఆ సమయంలో వెంటిలేషన్‌పై ఉన్నాడని అల్లు అరవింద్ తెలిపారు. 'నిన్నటికి, ఈరోజుకి బాలుడి ఆరోగ్యం కాస్త మెరుగు పడింది. అతడి హెల్త్ కండిషన్ బాగుందని వైద్యులు తెలిపారు. బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్, 'పుష్ప 2' నిర్మాతలు, దర్శకుడు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ



ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలం కలిసి వెళ్తాం. గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ అయినందుకు సీఎంను కలుస్తున్నారా? ప్రభుత్వం, సినీ పరిశ్రమ మధ్య చోటుచేసుకున్న పరిణామాల గురించి వెళు ్తన్నారా? అని దిల్ రాజును మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తాను చిత్ర పరిశ్రమ వ్యక్తినని, ఇండస్ట్రీ-ప్రభుత్వం మధ్య వారధిగా ఉండాలని సీఎం బాధ్యత ఇచ్చారని, అదే చేస్తున్నానన్నారు. అల్లు అర్జున్‌ను కలిశారా అని అడగ్గా ఇంకా లేదని, త్వరలోనే కలుస్తానని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు సమావేశానికి అపాయింట్‌మెంట్ ఖరారు అయింది. గురువారం ఉదయం 10.00 గంటలకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశం కానున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజుతోపాటు పలువురు నిర్మాతలు, దర్శకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇక ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా తదితరులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా సినిమా పరిశ్రమల సమస్యలే ఎజెండాపైనే చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ అల్లు అర్జున్ ఎపిసోడ్ నేపథ్యంలో రేపటి భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది.

అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప 2 డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే డిసెంబర్ 04వ తేదీ రాత్రి ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని అభిమానులతో వీక్షించేందుకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. దీంతో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారంలో హీరో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి.. జైలుకు తరలించారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ మంజూరు అయింది. దీంతో అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో సైతం ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు.

నేపథ్యంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లతోపాటు ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసులు సైతం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకోవైపు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను టాలీవుడ్ పరిశ్రమకు చెందిన వారు పరామర్శిస్తున్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి

మొదటిపేజీ తరువాయి..

వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967